# కర్నూలు | నంద్యాల వార్త

16 జనవరి , 2025 గురువారం పేజీలు 4


## కనుల పండువగా శ్రీ రామలింగేశ్వరస్వామి మహారథోత్సవం

### - భక్తులతో కిక్కిరిసిన రాంపురం క్షేత్రం.. పాల్గొన్న అధిరథ మహారథులు





**మంత్రాలయం,జనవరి 15,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వెలసిన శ్రీ రామ లింగేశ్వరస్వామి మహారథోత్సవం బుధవారంకనుల పండువగా జరిగంది.ఆలయ ధర్మకర్తలైన వై.సీతారామిరెడ్డి, వై.బాలనాగిరెడ్డి, వై.ప్రదీప్‌రెడ్డి.వై.ధరణిరెడ్డిల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఉత్సవమూర్తి రామ లింగేశ్వరుడికి గ్రామోత్సవం నిర్వహించి ధర్మకర్తల ఇంటివరకు వైభవంగా ఊరేగించారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులిచ్చి పల్లకిలో ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు.అనంతరం అర్చకులు వేదపఠనాలు గావిస్తూ మహారథంపై ఉంచి యాత్రకు అంకురార్పణ చేశారు.ఈ ఉత్సవంలో భక్తులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ ఉత్సవాలను పురస్కరించుకొని వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి,అనంత వెంకట్రామిరెడ్డి,శివరామిరెడ్డి,మాజీ ఎంఎల్‌ఏ సాయిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కోసిగి సిఐ మంజునాథ్,ఎస్‌ఐలు విజయ్‌కుమార్, చంద్రమోహన్,నిరంజన్‌రెడ్డితో పాటు సుమారు 70మంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

## భగవాన్ బాల సాయిబాబా సేవలు చిరస్మరణీయం

### - రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్





**కర్నూలు విద్య, జనవరి 15, ప్రభాతవార్త:** భగవాన్ బాల సాయిబాబా పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మంగళవారం బాల సాయిబాబా జయంతిని పురస్కరించుకొని బాలసాయి మందిరంలో ఆయనకు నివాళ్లు అర్పించి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలసాయి బాబా మన మధ్య లేకపోయినప్పటికి ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. తనకు బాలసాయిబాబాతో 40 ఏళ్ళ అనుబంధం ఉందన్నారు. మనం చేసేసాయం చిన్నదైన పదిమందికి ఆదర్శప్రాయంగా ఉండేవిధంగా చేయాలన్నదే బాలసాయి ఆకాంక్షని టీజీ పేర్కొన్నారు. ఎన్నోసేవా కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ ఆస్తులను కొంతమంది కబ్జా చేయాలని చూశారని కానీ బాలసాయి వాటిని తట్టుకుని తన కార్యక్రమాలు కొనసాగించారని టీజీ తెలిపారు. బాలసాయి జన్మదిన సందర్భంగా పేద ప్రజలకు ఉచితంగా తోపుడు బండ్లు, కుట్టుమిషన్లు, ట్రై సైకిళ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో పార్లమెంటు సభ్యుడు బస్తిపాటి నాగరాజు, మాజీ ఎమ్మెల్యే మదన గోపాల్, విహెచ్‌పి నాయకులు నందిరెడ్డి సాయిరెడ్డి, ఉషశ్రీ, డాక్టర జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





# గంజాయికి.. బ్రేక్ లేదా..!?

- గంజాయికి బ్రేక్ లేదా..?
- పెరుగుతున్న గంజాయి వాడకం
- జిల్లాలోనే గంజాయి సాగు
- సదరు పొలాల యజమానులపై కేసులు లేవా..! ?



**కర్నూలు, ప్రభాతవార్త :**


**కర్నూలు జిల్లాలో గంజాయి వాడకానికి బ్రేక్ లేదా.. గంజాయి వాడకం పెరుగుతోందా..! ఇతర ప్రాంతాల నుంచి వచ్చే గంజాయి కాక.. ఇక్కడే పండిస్తున్నారు. గంజాయి సాగును అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.. ఇక్కడ ఆ బాధ్యత పోలీసులది అంటే పోలీసులు నోటీసులు ఇస్తారేమో.. దీంతో మీడియాకు తెలిసిన సమాచారం గానీ అనుమానాలు గాని వెల్లడించడం లేదా.. గంజాయి విషయంలో పోలీసులు విఫలమయ్యారా.. కర్నూలు జిల్లాలో గంజాయి వాడకం తరచుగా కనిపిస్తూనే ఉంది. జిల్లాలో యువత పెద్ద సంఖ్యలో గంజాయికి బానిసలు అయ్యారని చర్చ జరుగుతుంది. తాజాగా నందవరం మండల పరిధిలో గంజాయి పట్టుబడింది. కర్నూలు మెడికల్ కాలేజీలో డ్రగ్స్ గంజాయి వాడకంపై చర్చ జరిగింది. ఆ విషయంపై మెడికల్ కాలేజీ ఒక ప్రత్యేక కమిటీని వేసి ర్యాగింగ్ తో పాటు మత్తు పదార్థాల వాడకంపై విచారణ చేపట్టింది. కర్నూలు నగర పరిధిలోని జోహారాపురం నుంచి గంజాయి సరఫరా అవుతుందని గతంలో పోలీస్ కేసులు కూడా నమోదు అయ్యాయి. ప్రస్తుతం కూడా గంజాయి బాగానే లభ్యమవుతున్నట్లు తెలుస్తోంది. మీడియాకు ఉన్న సమాచారం, అనుమానాల ఆధారంగా కథనాలతో సమాచారం ఇచ్చే పరిస్థితి లేదు. కావున గతంలో జరిగిన సంఘటనలు, పోలీసు కేసులు, పోలీసులు అందించిన వివరాల మేరకు ఓ ప్రత్యేక కథనం.**

గత డిసెంబర్ నెలలో కర్నూలు నగర పరిధిలోని జోహారాపురంలో గంజాయి పంటను పోలీసులు గుర్తించారు. ఆ మేరకు ఆ పంటను సీజ్ చేసి 9 మందిపై కేసు నమోదు చేశారు. కాగా సదరు పంట పండించిన పొలం యజమాని ఎవరు అనే విషయంపై పోలీసులు ఎలాంటి ప్రకటన చేయలేదు. పంట పండించిన పొలం యజమాని కూడా ఇందులో నిందితుడే అన్న విషయం స్పష్టమే. ఆ పంట పండించిన పొలం కర్నూలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండగా త్రీ టౌన్ పోలీసులు చాలా కష్టపడి, అత్యంత చాకచక్యంగా, మంచి ఇన్ ఫార్మర్ వ్యవస్థతో చేదించగలిగారు. ఆ కేసులో సంబంధిత వన్ టౌన్ పోలీసులు విఫలమయ్యారని చెప్పక తప్పదు. ఆ పోలీస్ స్టేషన్ అధికారులను కూడా ఈ విషయంపై వివరణ అడిగిన దాఖలాలు లేవు. ఇదంతా పక్కన పెడితే నగర పరిధిలో గంజాయి పండించే స్థాయిలో గంజాయి రవాణా దారులు ఉన్నారంటే ఈ విషయంపై చాలా లోతుగా విచారణ చేయాల్సిన అవసరం ఉంది. వారికి గంజాయి పంటకు సంబంధించిన విత్తనాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి..? ఎవరెవరి ద్వారా వస్తున్నాయి..? ఎంత మొత్తంలో వ్యాపారం జరుగుతుంది..? అనే విషయాలతో పాటు... వారు పండించిన పంటను ఎవరెవరికి అమ్ముతున్నారు..? ఆఅమ్మకంలో బ్రోకర్లు ఎవరు..? అనే విషయాలు కూడా బయటకు తీసి పటిష్టంగా ఒక కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. అలాంటి కేసు నమోదు చేస్తే భవిష్యత్తులో మరొకరికి గంజాయి పండించాలనే ఆలోచన రాకుండా కట్టడి చేయవచ్చు. కానీ ఇక్కడ పోలీసులు అలాంటి విషయాలపై ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇలాంటి కేసులను లోతుగా ఎందుకు విచారించాల్సి వస్తుంది అంటే.. గతంలో కొన్ని ఉదాహరణలు ఉన్నాయి. గతంలో వెల్దుర్తి, కృష్ణగిరి ప్రాంతంలో గంజాయి పంటను సాగు చేశారు. అప్పుడు కర్నూలు త్రీ టౌన్ పోలీసులు పంటను నాశనం చేసి, కేసులు నమోదు చేశారు. తర్వాత గోనెగండ్ల ప్రాంతంలో గంజాయి పంటను అదే త్రీ టౌన్ పోలీసులు గుర్తించారు. సదరు పంట పండించిన వారు గంజాయిని తీసుకొని బైక్ పైకి వెళ్తుండగా, కర్నూలు నగరంలోని నంద్యాల చెక్పోస్ట్ ప్రాంతంలో.. పోలీసులు పట్టుకున్నారు. ఆకేసులో...


• వివరాలు 2లో


## పసుపును బంగారంతో పోల్చుతాం..

- పసుపు రైతుల కల నెరవేర్చిన ప్రధాని మోడీ
- పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు మెరుగైన ధర
- ఎమ్మెల్యే పార్థసారథి వాల్మీకి



**ఆదోని,జనవరి 15, ప్రభాతవార్త** పసుపును బంగారంతో పోల్చుతామని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు రైతుల కల నెరవేరిందని ఎమ్మెల్యే పార్థ సారథి వాల్మీకి అన్నారు. ముందుగా ప్రధాని మోడీకి హృదయపూర్వక ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎంపి ధర్మపురి అరవింద్,కేంద్రమంత్రి బండి సంజయ్‌లు సంక్రాంతి రోజున పసుపు బోర్డు ప్రారంభించినందుకు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, మేఘాలయ సహా 20రాష్ట్రాల్లో పసుపు పంట పండించే రైతులకు ప్రధాని మోడీ ఒక బహుమతిగా ఈనిర్ణయం తీసుకున్నారని ఉద్ఘాటించారు. ప్రధాని మోడీ తెలంగాణకు పసుపు బోర్డు ఇస్తానని చెప్పారని ఆ హామీని నిలబెట్టుకున్నార న్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా కేంద్రంగా పసుపుబోర్డును కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ వర్చువల్‌గా ప్రారంభించారు. సంక్రాంతి రోజున పసుపు రైతుల కలను నెరవేర్చిన నరేంద్ర మోడీకి పాదాభివందనం చేస్తున్నానన్నారు. పసుపు పంటను వ్యవసాయంలో బంగారంతో పోల్చుతామని అలాంటి పంట సాగు కోసం ఈ బోర్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## యాగంటి క్షేత్రంలో సంక్రాంతి శోభ..!


- కొండదిగి వచ్చిన కొండంత దయ గల దేవుడు
- మహాశివరాత్రి కళ్యాణోత్సవానికి ఆహ్వనిస్తూ పార్వేట
- ఆయకట్టు గ్రామాల్లో పార్వేట ఉత్సవ సంబరాలు
- ఇంటి ఆడబిడ్డకు అడుగడుగునా స్వాగతం పలికిన గ్రామస్థులు





**బనగానపల్లె, జనవరి15, ప్రభాతవార్త:** ఎర్రమల కొండల పర్వత సానువుల్లో స్వయంభుగా విగ్రహ రూపాన వెలిసి భక్తులకు కొండంత అండగా ఉంటూ భక్తులకు తన ఆశీస్సులు అందించే యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దంపతులు తామే స్వయంగా మాఘమాసం మహాశి వరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ తానే స్వయంగా కొండదిగి రావడం మండలంలోని యాగంటి క్షేత్రంలో ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఎర్రమల కొండల్లో పర్వత సానువుల్లో వెలిసి గర్భాలయం లో నిత్యం విశేష అలంకారాలతో అభిషేకాలతో పూజలు అందుకునే శ్రీ ఉమామహేశ్వరస్వామి దంపతులు మకర సంక్రాంతి రోజున ఉత్సవమూ ర్తుల రూపంలో బుధవారం కొండదిగి వచ్చారు. మాఘమాసంలో మహాశివరాత్రి పండుగ రోజున జరిగే శివపార్వతుల కళ్యాణం తిలకించేందుకు తమను నిత్యం ఆరాధించే పాతపాడు, మీరాపురం, సాధుకొట్టం, యాగంటిపల్లె, మాదాసుపల్లె గ్రామ ప్రజలను పెళ్లికి ఆహ్వానిస్తూ ప్రతి ఏటా పార్వేటగా పల్లకిలో ఆయా గ్రామాలకు వెళ్లడం దశాబ్దాలుగా సాం ప్రదాయంగా వస్తుంది. ఇలా తమ వివాహ వేడుకలకు ఆయకట్టు గ్రామాల ప్రజలను తమ పెళ్లి వేడుకలకు ఆహ్వానిస్తూ ఆది దంపతులు స్వయంగా కొండదిగి రావడం నిజం ఈ ప్రాంత ప్రజల అదృష్ఠం. అలాగే గ్రామస్థులు కూడా ఉమామహేశ్వరిని తమ ఇంటి ఆడపడుచుగా భావిస్తూ ఆదిదంపతుల రాకను గ్రామోత్సవం పేరిట అత్యంత వేడుకగా తిలకిస్తారు. మకర సంక్రాంతి రోజు వేకువజామున గర్భగుడిలో స్వయంభుగా విగ్రహ రూపంలో వెలసిన శ్రీ స్వామి వారికి ప్రత్యేక అభిషే కాలు, ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం లోని ఉత్సవమూర్తులను విశేష అలంకరణాలు చేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ఆలయం వెలుపల ప్రత్యేకంగా సిద్ధం చేసిన పూలపల్లకిలో కొలువు ఉంచుతారు. ఆలయ ఈవో బి.చంద్రుడు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ పూజారులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, చిరంజీవి శర్మ, రాఘ వేంద్ర శర్మ, లోకనాధ్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మలు స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు చేశారు. పూజల అనంతరం పార్వేటలో భాగంగా పల్లకిని పాతపాడు, యాగంటిపల్లె, మాదాసుపల్లె, సాధుకొట్టం గ్రామాల ప్రజలు, భక్తులు మంగళవాయిద్యాలతో కొండ పై నుంచి కిందకు తీసుకువచ్చి కాలినడకన 3 కిలోమీటర్ల దూరంలోని పాతపాడు వరకు తీసుకువచ్చారు. మధ్యాహ్నం పాతపాడుకు చేరుకున్న ఉత్సవమూర్తులు కొలువైన పల్లకి పాతపాడు గ్రామస్తులు ఎదురెగి స్వాగతం పలికి పల్లకిని తాము అందిపుచ్చుకుని భక్తుల పూజలకు గ్రామ నడిబొడ్డున ఉన్న వేదిక పై ఉంచారు. ఉత్సవమూర్తుల పల్లకిని గ్రామ పుర వీధుల్లో ఊరేగింపు చేశారు. మీరాపురంలో గ్రామోత్సవం అనంతరం యాగంటి పల్లె, సాధుకొట్టం, మాదాసుపల్లె తిరిగి పాతపాడుకు చేరుకుంటుంది. రెండు రోజుల పార్వేట ముగించుకుని స్వామివారి ఉత్సవమూర్తులు మళ్లీ యాగంటి క్షేత్రానికి చేరుకోవడంతో పార్వేట కార్యక్రమం ముగుస్తుంది.

## పేదప్రజల సంక్షేమం కోసమే.. సీయం సహాయ నిధి



**నంద్యాల, జనవరి 15,ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరిపేద ప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం కల్లురులోని ఎంపీ నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.బైరెడ్డి శబరి మాట్లాడుతూ, చాలామంది నిరుపేదలు ఆసుపత్రుల పాలై ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో కష్టం ఎదురైతే ఆ కుటుంబానికి పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చి ఆ మాటను నిలబెట్టుకోవడం చాల సంతోష కరం అన్నారు. రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన మహేబుబ్ బి కి రూ. 41048 వేలు, కొత్తపల్లి మండలం యం. రఘురాముడు కు రూ. 91572 వేలు, పగిడ్యాల సత్యనారాయణ రెడ్డి కి రూ. 8722 వేలు, రుద్రవరం టీ. గుర్రప్పకు రూ. రూ. 4,05189 లక్షలు, పాములపాడు మండలం చెలిమిళ్ల గ్రామం టీ. వెంకటరామిరెడ్డి కి రూ. 1,43502 లక్షలు, గోస్పాడు మండలం ఒంటెలగల గ్రామం గాండ్ల మనిచందు కు రూ. 800313 లక్షలు, కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామం గంధం మహేశ్వరీ కి రూ. 1,06874 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి బాధితులకు చెక్కులు అందించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

## శ్రీశైలదేవస్థానంలో.. వైధిక విధి నిర్వహణ లోపాలపై ఈవో గురి..!

**: అర్చక,పండితులకు చార్జి మెమోలు జారి : 3రోజుల్లో సమగ్ర వివరణకు ఆదేశం**



**అష్టదశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యాంలో శ్రీశైలదేవస్థానంలో.. వైధిక విధి నిర్వహణా లోపాలపై దేవస్థానం కార్యనిర్వహా ణాధికారి యం.శ్రీనివాసరావు గురు పెట్టాడు. శ్రీస్వామిఅమ్మవార్ల నిత్య కైంకర్యాలు మరియు ఉత్సవాల నిర్వహణలో పలు లోపాలు గమనించిన ఈఓ సంబందింత వైధిక సిబ్బందికి మొమోలను జారి చేస్తు ఉత్తర్వులను వెలువరించారు.**

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి15, ప్రభాతవార్త** సంక్రాంతి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై విచ్చేసిన సమయములో నిభందనలకు విరుద్ధముగా పరిచారకులు, అర్చకస్వాములు, తదితరులు లోక కల్యాణార్థమై భక్తితో నిర్వహించాల్సి ఉండగా మొక్కబడిగా నిర్వహించారన్నా విషయం గుర్తించడం జరిగింది. శ్రీస్వామివారి హరతి కార్యక్రమంను అంతరాలయము నుండి సర్కారు హరతిగా అనుమతించాల్సి ఉండగా, అది శాస్త్ర విరుద్ధమని ఆలయ అర్చకులు ఈఓను తులాభారము వద్దనే నిలుపుదల చేయడంపై అసహానానికి లోనుకావడం జరిగినట్లు చర్చానీయాంశంగా మారింది. ఆగమశాస్త్రముల నియమాల ప్రకారం కార్యనిర్వహాణాధికారి హరతి చూచుటకు అనుమతి లేదని తెలుపుట బ్రహ్మోత్సవముల కార్యక్రమముల నిర్వహాణా కర్తగా మరియు సర్కారు ప్రతినిధిగా అన్నిరకముల అర్హతలు ఉన్నప్పటికి అనుమతించాల్సి ఉండగా అందుకు బిన్నంగా సదరు కార్యక్రములను నిర్వహించనట్లుగా గమనించడమైనదని పేర్కొన్నారు. ఆరుద్రోత్సవము సందర్బంగా ఉత్సవ వాహనమును ఆగమ శాస్త్రాముల ప్రకారం ఏర్పాటు చేయాల్సి ఉండగా విరుద్ధంగా వ్యవహరించినట్లు సదరు తప్పును చివరి క్షణంలో సరిచూసుకోని మార్చుకోవడం జరిగిందని తాఖీదులో పేర్కొన్నారు. దేవస్థానంలో జరుపబడు నిత్యపూజలు మరియు ఇతర కార్యక్రమాలు భక్తుల మనోభావాలతో ముడిపడి లోక కలా ్యణార్థం కోరకు నిర్వహించే దైవా కార ్యక్రమాలు,దేవాలయము యొక్క ప్రాశస్త్యం మరియు సంప్రదాయం కాపాడవలసి ఉన్నప్పట్టికి అర్చకస్వాములు,వైదిక సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఈఓ అసంతృప్తిని వ్యక్తం చేస్తు తాఖీదు నోటిసులు జారి చేసి తదుపరి మూడు రోజుల్లో సంజాయిషీ తెలపవలసిందిగా కొరారు. అట్ల సమర్పించని యొడల దేవస్థానములో అమలులో ఉన్న నిబందనలు మరియు రికార్డులను అనుసరించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాఖీదులో వెల్లడిచేయడంతో క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. వైధిక సిబ్బంది సంజాయిషీ లీఖీత పూర్వకంగా సమరి ్పంచిన తదుపరి ఈఓ సంతృప్తి చెందుతాడా లేక ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటాడో వెచిచూడాల్సి ఉంది.

## సబ్ రిజిస్టర్ నాయక్, అబ్దుల్ సత్తార్ సస్పెండ్.. వాస్తవమే..? లేక.. కుట్ర దాగి ఉందా..!?

**నంద్యాల సబ్ రిజిస్టర్ నాయక్ అబ్దుల్ సత్తార్ సస్పెండ్ సబబేనా.. లేక కుట్ర దాగి ఉందా? అనే అనుమానాలు నంద్యాల ప్రజలను పట్టిపీడిస్తున్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల నంద్యాల సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్ ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. అయితే రిజిస్టర్ సస్పెండ్ వెనక కుట్ర దాగిందని అనుమానాలు ఇక్కడ పట్టిపీడిస్తున్నాయి అనే సమాచారం.**



**నంద్యాల, జనవరి 15,ప్రభాతవార్తప్రతినిధి** అయితే ఈ విషయంపై ఇంటి యజమానులైన కరిముల్లా మస్తాన్ హాలీంలు పలు ఆసక్తికర విషయాలను వెల్లబుచ్చారు. తమ తల్లి గౌస్ బి అనే మేము మా తల్లి మొత్తం ఆరు మంది మగ సంతానం 5 మంది కుమార్తెలమని చెప్పారు. అందులో భాగంగా మాకు ప్రొద్దుటూరులో కోనేటి కాల్వ వీధిలో ఇంటి నంబరు 23366 ఉండేదని చెప్పారు. అయితే ఈ ఇంటిని 1987 గుర్రప్ప అనే వ్యక్తి మా తల్లి కొనుగోలు చేసిందని చెప్పారు. అందులో భాగంగా మా తల్లి గౌస్బి 2001లో మా ముగ్గురు కరిముల్లా మస్తాన్ హాలీమ్లపై పేరుమీద దానవిక్రియము చేసిందని చెప్పారు. శ అయితే తల్లికి పుట్టిన మరో కుమారుడు మహమ్మద్ దౌల మా తల్లికి ఏమి చెప్పారో తెలియదు కానీ మాకు చేసిన దానవిక్రియాన్ని 2004లో రద్దు చేయించిందన్నారు. అనంతరం 2010 మా తల్లికి జన్మించిన కూతుర్ల పేర్లు లకు దానవిక్రియము చేయించిందన్నారు. దీనితో మేము ముగ్గరము దాన్ని సవాల్ చేస్తూ 2011లో కోర్టును ఆశ్రయించామని చెప్పారు. .దీనితో అదే సంవత్సములో కోర్టు35-2011లో తీర్పు నిస్తూ 2001 చేసిన దాన విక్రయము చెల్లుబాటు అవుతుందని తీర్పు ఇచ్చాందన్నారు. దీనితో మా సంతానము మరొక వ్యక్తి మహ్మద్‌దౌలా తిరిగి కోర్టును అశ్రయించాడని దీనితో కోర్టు 26-2-2015న 20 రోజుల పాటు ఇంటి విక్రయముపై స్టే విదించిందన్నారు. దాని కాలపరిమితి ముగియడముతో మరో మారు మార్చి నెలలో మరో 20 రోజుల పాటు కూడా స్టే విదించిందని చెప్పారు. అంటే మొత్తం రెండు మాసాల్లో 40 రోజుల పాటు మాత్రమే విదించింది. ఇటీవల ప్రభుత్వం నూతనంగా ప్రవేస పెట్టి ఎనీ వే ఎనీ రిజిష్టరు అనే విదానము ప్రవేశ పెట్టిడము తాము నంద్యాల సబ్ రిజిష్టరు కార్యాలయం మా ఇల్లు అయిన ప్రొద్దుటూరులోఉన్న 23-366గల ఇంటిని వేరోకరికి రిజిష్టరు చేయించామని చెప్పారు. దీనితో మా సోదరుడు రిజిష్టరు ఉన్నతాదికారులపై పిర్యాదు చేయడము జరిగిందని చెప్పారు. అయితు అక్కడున్న ఉనన్నతాదికారులు వాస్తవాలు అలాగే స్టేలో ఉన్న కాలపరిమితిని చూడకుండా నంద్యాల సబ్ రిజిష్టారు నాయక్ అబ్దుల్ సత్తారు సస్పెందు చేయడము సమంజసము కాదని వారు అన్నారు. ఈవిషయంపై రిజిస్టారు ఉన్నతాదికారులను స ంప్రదించి మా దగ్గర ఉన్న అదారాలు, వారి ముందు ఉంచామని చెప్పారు. అలాగే మాకు ఈ నెల 2వ తేదిన ఉన్నతాదికారులు ఒక లేటరు కూడా ఇచ్చారని వారు చెప్పారు. కావున జిల్లా రిజిష్టారు కార్యాలయం మరోక మారు ఇతని సస్పెండెఉ ఉత్వర్లుపై పునరాలోచన చేయాలని కోరారు.

# గంజాయికి.. బ్రేక్ లేదా..!?

(మొదటి పేజీ తరువాయి):

గోనెగండ్ల ప్రాంతంలో గంజాయి పండించినట్లు గుర్తించారు. ఆ మేరకు కేసులు నమోదు చేశారు. అదే విధంగా ఆంధ్ర కర్ణాటక సరిహద్దుల్లో కూడా గతంలో గంజాయి పంటలను పోలీసులు నాశనం చేసినట్లు తెలుస్తోంది. తరచుగా ఏదో ఒక చోట గంజాయి పంట జిల్లాలో బయటపడుతూనే ఉంది. అందుకు కారణం... ఆయా గంజాయి పంట కేసులలో పోలీసులు తీవ్రస్థాయిలో విచారణ చేసి నిందితులందరినీ కట్టడి చేయడంలో విఫలమయ్యారని వాదన ఉంది. అసలు జిల్లాకు గంజాయి పంట విత్తనాలు ఎక్కడినుంచి వస్తున్నాయి. అనే విషయంతో పాటు ఇతర విషయాలను అప్పట్లో పోలీసులు పెద్దగా పట్టించుకోలేదు. దీంతో గంజాయి సాగు జిల్లాలో సాధారణ విషయంగా మారుతుంది. తాజాగా ఎమ్మిగనూరు ప్రాంతంలోని నందవరం సమీపంలో గంజాయి రవాణాను పోలీసులు పట్టుకున్నారు. గత సంవత్సరం జిల్లాలో గంజాయికి సంబంధించి తొమ్మిది కేసులు నమోదు చేశారు. అందులో 33 మందిని అరెస్ట్ చేయడంతో పాటు, 55 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇలా గంజాయి జిల్లాలో పట్టుబడుతూనే ఉంది. ఈ కేసులలో సమగ్ర విచారణ చేస్తే బాగుంటుందని వాదన వినిపిస్తుంది. తాజాగా డిసెంబర్ నెలలో జోహరాపురం ప్రాంతంలో పట్టుబడిన గంజాయికి సంబంధించి ఆ పొలం యజమానితో పాటు అక్కడి గంజాయిని అమ్మకం చేసే బ్రోకర్లను కూడా కేసులోకి తీసుకువస్తే పోలీసుల చిత్తశుద్ధి బహిర్గతం అవుతుంది. ఏది ఏమైనా జిల్లాలో గంజాయి వాడకంపై పోలీసులు గట్టి నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది.

# అగ్రకులాల దాడిలో గాయపడ్డ వెంకట్రాముడు మృతి



**మద్దికెర, జనవరి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మద్దికెరలో హరిజన కాలనీకి చెందిన పారా వెంకటరాముడు అనారోగ్యంతో గత కొన్నిరోజులుగా బాధపడుతూ ఉండేవాడని మంగళవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 1983-94లో అగ్రకులస్తులు హరిజనులపై దాడులలో అనేకసార్లు గాయాలపాలై, ప్రాణాలతో బయటపడి దళిత కాలనీకి సింహంలా నిలిచిన ఈయన మరణం తీరని లోటుగా భావించారు. మృతుని కుమారుడు ఏపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పార రాఘవేంద్రను తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడుతో పాటు చిప్పగిరి తహశీల్దార్ రిజ్వాన్ భాషతో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు వీరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రైతుల డిమాండ్లను నెరవేర్చాలి

**పత్తికొండ, జనవరి 15, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల డిమాండ్లను నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య అన్నారు. బుధవారం దూదేకొండ ఎంపిటిసి, కోలంట్ల పెద్దఈరన్న ఆద్వర్యంలో దూదేకొండ గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ.3016లు వడ్డే పద్మావతి, రెండో బహుమతిగా రూ.2016లు కోలంట్ల ఉషారాణి, మూడో బహుమతిగా రూ.1016లు బోయ కళావతిలు దక్కించుకున్నారు. వీరికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామంద్రయ్య చేతుల మీదుగా నగదును అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. న్యాయనిర్ణేతలుగా ఎస్టియు నాయకులు సత్యనారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, బలరాం, మౌనేష్ బృందం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షాలేహ బొకారియా, కుంపటి నరసింహులు, సిపిఐ శాఖ కార్యదర్శి రాముడు, హమాలీ సంఘం నాయకులు సోమశేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జలిగి నరసింహులు, తలారి శంకర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం

**ఆస్పరి, జనవరి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో సంక్రాంతి పండుగ పురస్కరించుకుని నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు. ఆస్పరి యూత్ సేవా సమితి ఆద్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఆదోని మండలం బల్లెకల్లు గ్రామానికి చెందిన టీం విజేతగా నిలిచింది. మొదటి బహుమతిని సర్పంచ్ మూలింటి రాధమ్మ, రాఘవేంద్ర రూ.20,116లు, బల్లెకల్ జట్టుకు, 2వ బహుమతి ఆస్పరి సేవా సమితి యూత్ రామకృష్ణ, మహేష్, అరవింద్, నరసప్ప, నరసింహులు, హేమంత్ రూ.10,116లు నాగనాథనహళ్లి జట్టుకు, 3వ బహుమతి మేకల రంగనాథ్ రూ.5,116 కైరుప్పుల జట్టుకు నగదును అందచేశారు. రెండవ జట్లకు ఫీల్డ్ దాత జనసేన పార్టీ అధ్యక్షుడు అరవింద్ కుమార్ అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంలో ఎప్పుడు ముందుంటామన్నారు. యువతకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి సేవా సమితి యూత్ మసాల రవి, మల్లికార్జున, సంజన్న, బాలముని, హరి, విజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రథోత్సవ గోడపత్రికలు విడుదల



**హొళగుంద, జనవరి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హొళగుంద నందు కొండ గుహలలో స్వయంభుగా వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్, గ్రామ పెద్దల ఆద్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు వారం రోజుల పాటు జరుగనున్నాయని అన్నారు. ఫిబ్రవరి 2వ తేదీన కంకణాధరణ, 8న లంకాదహనం, 9న వసంతోత్సవ కార్యక్రమాలతో రథోత్సవ ఉత్సవాలు ముగియనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శివశంకర్‌గౌడ్, టిడిపి మండల కన్వినర్ తిప్పయ్య, సిద్దార్థ గౌడ్, ఊళూరు కాడ సిద్దప్ప, అమరేశప్ప, మురళీధర్, వేదపండితులు రేణుకరాద్యా, కోట్రేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే గౌరవం, అభివృద్ది సాధ్యం..!



**దేవనకొండ, జనవరి 15, ప్రభాతవార్త:** విద్యతోనే గౌరవం, అభివృద్ది సాధ్యమని కోడుమూరు ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో సంక్రాంతి సందర్బంగా ఏపి రైతుసంఘం, డివైఎఫ్ఐ ఐక్యత కొరకు ఆటలు-యువత మైత్రికి బాటలు అనే నినాదంతో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి సంజన అధ్యక్షతన కబడ్డీ పోటీలను, ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం సభ ఏర్పాటు చేసి ముగ్గుల పోటీలలో కబడ్డీ పోటీలలో విజేతలకు బహుమతులను అందచేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు, ప్రజావిప్లవ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమానుద్దేశించి కోడుమూరు ఎస్ఐ శ్రీనివాసులు, రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్‌లు మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించాలని చదువే గౌరవాన్ని అందిస్తుందని ప్రతిఒక్కరు తప్పకుండ చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమర్, కోటకొండ డివైఎఫ్ఐ నాయకులు మాభాషా, మిన్నెల్ల, అనిల్, రైతుసంఘం నాయకులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# కమనీయం తాండవమల్లేశ్వరుని కళ్యాణం



**కొత్తపల్లె, జనవరి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం తాండవమల్లేశ్వరుని కళ్యాణం ఆలయ పురోహితులు లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో కమనీయంగా నిర్వహించారు. శ్రీపార్వతి సమేత తాండవమల్లేశ్వరస్వామి కళ్యాణం భాజా భజంత్రీలతో వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులను పల్లకీ సేవలో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

# శ్రీ నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్న వీరభద్రగౌడ్



**ఆలూరు, జనవరి 15, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరులో వెలసిన శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం సందర్బంగా ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ స్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మిగనూరు టిడిపి ఎమ్మెల్యే జయనాగేశ్వరరావు ఆద్వర్యంలో కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి, ఎంపి నాగరాజు, మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డిలతో వీరికి ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారు అదుపు తప్పి ఎల్లెల్సీ కాలువలోకి దూసుకెళ్లి ....

-10మంది కి త్రుటిలో తప్పిన ప్రమాదం

**గోనెగండ్ల జనవరి 15 ప్రభాతవార్త :** గోనెగండ్ల గ్రామ బాట మారెమ్మ అవ్వ దేవాలయం సమీపంలో బుధవారం ఉదయం మంత్రాలయం నుంచి వస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎల్లెల్సీ కాలువలోకి దూసుకుపోయింది. అయితే డ్రైవర్ చాకచక్యంతో కారువేగాన్ని అదుపుచేశాడు. దీంతో కారులో ఒకే కుటుంబానికి చెందిన 10 మందికి త్రుటిలో ప్రమాదం తప్పింది. తెలంగాణా రాష్ట్రం రంగారెడ్డి జిల్లాకు చెందిన అనంత రంగారెడ్డి తన కుటుంబసభ్యులతో కలసి మంత్రాలయం కు వెళ్లి దర్శనం చేసుకొని యాగంటి క్షేత్రంకు వెలుతూన్నారు. బుధవారం ఉదయం గోనెగండ్ల బాట మారెమ్మ అవ్వ దేవాలయం సమీపంలో రాగానే వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న ఎల్లెల్సీ కాలువలోకి దూసుకువెళ్లింది. అయితే డ్రైవర్ వేగాన్ని అదుపు చేయడం తో కారులో ఉన్న 10 మందికి స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ప్రమాదాన్ని గుర్తించి అక్కడి సమీపంలో వారు 108లో చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# ఆత్మకూరు మండల ఈఓఆర్‌డి ఇంచార్జీగా బాలునాయక్ బాధ్యతలు



**ఆత్మకూరు, జనవరి15, ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విదులు నిర్వహిస్తున్న రెగ్యులర్ ఈఓఆర్‌డి నెల రోజుల పాటు కమీషనర్ కార్యాలయంలో డిప్యూటిషన్‌పై విదులకు హజరుకావడంతో ఆత్మకూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఈఓఆర్‌డి స్థానం ఖాళీగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శిగా విదులు నిర్వహి స్తున్న బాలునాయక్‌ను ఇంచార్జీ ఈఓఆర్‌డిగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి ఘనియా ఆదేశాలు జారీ చేసిన్నట్లు సమాచారం. పంచాయతీ కార్యదర్శిగా విదులు నిర్వహిస్తున్న బాలు నాయక్‌కు మరో అధికారి అవకాశం దక్కడం పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈఓఆర్‌డిగా ఇంచార్జీ బాద్యతలు చేపట్టడంతో జిల్లా కలెక్టర్, డిపిఓ, ఎంపిడిఓలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈనెల 18, 19తేదిలలో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో, కబడ్డీ



**ఆత్మకూరు, జనవరి15, ప్రభాతవార్త:** పట్టణంలోని కేవికే స్టేడియంలో ఈనెల 18, 19తేదిలలో నిర్వహించబోయో నైట్ వాలీబాల్ రాష్ట్ర, జిల్లా స్థాయి ఖోఖో, కబడ్డీ పోటీలను సద్వినియోగం చేసుకునే విదంగా క్రీడాకారులు ముందుకు రావాలని ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, జాతీయ వాలీబాల్ శిక్షకులు అజ్గర్‌అలి, రామకృష్ణరెడ్డిలు పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని కేవికే స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాలీబాల్ క్రీడలను రాత్రివేళ సమయంలో ఫ్లాడ్ లైట్లతో నిర్వహిస్తామని వివరించారు. జిల్లా స్థాయి కబడ్డి రాష్ట్ర ఆహ్వాన టీమ్‌లు వస్తున్నాయని వివరించారు. పాఠశాల విద్యార్థులకు కబడ్డి, ఖోఖో నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ క్రీడలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.5వేలు, రెండో బహుమతి రూ.3వేలు, మూడోవ బహుమతి రూ.2వేలు, ఖోఖో క్రీడాకారులకు శ్రీశైలం నియోజకవర్గం టిడిపి సీనియర్ యువ నాయకులు వై.యుగందర్‌రెడ్డి దాతగా ముందుకు వచ్చిన్నట్లు ప్రకటించారు. కబడ్డిలో గెలుపోందిన వారికి ఇవే బహుమతులు వర్తిస్తాయని వివరించారు. వాలిబాల్ క్రీడలకు మొదటి బహుమతి ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణానికి చెందిన ఎంజిల్స్ పీల్డ్ సెక్రటరి జనమాల లక్ష్మయ్య రూ.12వేలు, రెండోవ బహుమతి ప్రముఖ వైద్యులు సామాజిక సీనియర్ నాయకులు నాగన్న రూ.8వేలు, మూడోవ బహుమతి టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష రూ.6వేలు, నాల్గోవ బహుమతి లలితసీడ్స్ యాజమాన్యం రూ.4వేలు అందిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులకు బోజన వసతి ఏర్పాటు చేసి క్రీడారంగానికి అన్ని విదాలుగా బహుమతులు అందించిన దాతలకు ప్రతి ఒక్కరికి పేరుపేరున స్పోర్ట్స్‌క్లబ్ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖోఖో శిక్షకులు మహెబుబ్, నిర్వహకులు వెంకటేశ్వరగౌడ్, తదితరులు పాల్గోన్నారు.

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య



**కొలిమిగుండ్ల, జనవరి15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఉమ్మాయిపల్లె గ్రామానికి చెందిన అంబటి రామచంద్రారెడ్డి కుమారుడు శివరాఘవరెడ్డి బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండేవాడు. సంక్రాంతి పండుగకు వస్తు వస్తూ సత్యసాయి జిల్లా ధర్మవరంలోని టీఆర్టీ సర్కిల్ వద్ద గల కృష్ణ లాడ్జిలో రూము అద్దెకు తీసుకున్న శివరాఘవరెడ్డి(22) ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఒక్కగానొక కుమారుడు మృతి చెందడంతో శోకసంద్రంలో మునిగిపోయారు. శివరాఘవరెడ్డి ఉన్నత స్థితికి చేరుకుని మమ్మల్ని మంచిగా చూసుకుంటాడానుకుంటున్న సమయంలో ఆత్మహత్యకు పాల్పడడం తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. కాగా రామచంద్రారెడ్డికి మృతుడు శివరాఘవరెడ్డితోపాటు ఒక కుమార్తె ఉన్నారు. శివరాఘవరెడ్డి మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

# బాలసుందరం మృతి దళితులకు తీరని లోటు



**బనగానపల్లె, జనవరి15, ప్రభాతవార్త:** దళిత, బహుజనుల ఆశాజ్యోతి బాలసుందరం సేవలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడ్డాయని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి, రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజులు అన్నారు. కర్నూలు పట్టణానికి చెందిన దళిత నాయకుడు బాలసుందరం మంగళవారం అకస్మికంగా మృతి చెందడం పట్ల వారు ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. బుధవారం బనగానపల్లె పట్టణంలో మాలమహానాడు కార్యాలయంలో బాలసుందరం చిత్రపటానికి వారు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దళిత బహుజనుల ఆశాజ్యోతి బాలసుందరం ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో దళిత బహుజనుల కోసం 30 సంవత్సరాలు నిరంతరం పోరాటం చేశారని, పేదల పక్షపాతి అని వారు గుర్తు చేశారు. ఆయన మరణం దళిత బహుజనులకు తీరనిలోటని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాయలసీమ అధ్యక్షులు బి.మద్దిలేటి, కొలిమిగుండ్ల మాలమహానాడు అధ్యక్షులు బందెల స్వామిదాస్, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు కె.రాజేంద్ర, కె.శివుడు, గౌస్‌పీరా తదితరులు పాల్గొన్నారు.

# డాకు మహారాజు చిత్ర విజయోత్సవం కార్యక్రమం



**కర్నూలు హాస్పిటల్, జనవరి 15, ప్రభాతవార్త:** తెలుగుచిత్ర నటులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజు విడుదలయి విజయవంతంగా ప్రదర్శింపడుతున్న సందర్బంగా బుధవారం నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘ నాయకులు అర్యశంకర్, సుధాకర్‌నాయుడుల ఆధ్వర్యంలో నగరంలో విజయోత్సవ కార్యక్రమం వెంకటేష్ టాకీస్ నందు నిర్వహించారు. కార్యక్రమానికి కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్యులుగా హాజరయి అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి అభిమానులకు అందజేశారు. ఈకార్య క్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, పార్లమెంటు తెలుగుయువత ఉపాధ్యక్షులు పేరపోగు రాజు, నందమూరి బాలకృష్ణ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లడ్డు ప్రసాద తయారీ కేంద్రం పరిశీలన



**శ్రీశైలంప్రాజెకుట్, జనవరి15, ప్రబాతవార్త:** పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు లడ్డు మరియు పులోహోరా ప్రసాద తయారీ కేంద్రాన్ని పరిశీలాలించారు. ముందుగా రోజువారి ప్రసాదాల తయారీ, ఎప్పటికప్పుడు విక్రయకేంద్రాలకు పంపబడుతున్న స్టాకు వివరాలపై సంబందిత అధికారులతో చర్చించారు. ఈ సందర్బంగా సిబ్బందికి పలు సూచనలు చేసారు. ముఖ్యంగా లడ్డు మరియు పులిహోర ప్రసాదాల తయారీలో విధిగా ఎప్పటికప్పుడు శుచీశుబ్రతలను పాటిస్తుండాలని సంబందికులను ఆదేశించారు. ప్రసాదాలలో ఏ మాత్రం నాణ్యత తగ్గకుండా వుండే విధంగా తయారీ ఉండాలన్నారు. భక్తులు కోరినన్ని లడ్డుప్రసాదాలు ఇచ్చేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన మేరకు లడ్డు ప్రసాదాలను సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా శని, ఆది, సోమవారాలు, ప్రభుత్వపు సెలవురోజులు, పర్వదినాలలో భక్తుల రద్ది ఎక్కువగా ఉంటుందన్నారు. భక్తులరద్ధీకనుగుణంగా అవసరమైన మేరకు ప్రసాదాల తయారీ ఉండాలన్నారు. రాబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో కూడా అవసరమెన ప్రసాదాలను తగు ప్రణాళికబద్దంగా తయారు చేసుకోవాలన్నారు. ప్రసాదాల విక్రయకేంద్రాల క్యూలైన్లలో భక్తులు అధిక సమయం వేచి ఉండకుండా త్వరితగతిగా ప్రసాదాలను అందజేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో లడ్డు, పులిహోర తయారి నిర్వహాక అధికారి గణపతి ఉన్నారు.

# ప్రాతకోటలో వైభవంగా రథోత్సవం

ఆలయప్రాంగణంలో జనసందోహం



**పగిడ్యాల, జనవరి15, ప్రభాతవార్త:** పగిడ్యాల మండలం పడరమ ప్రాత్థకోటలో వెలసిన శ్రీనందీశ్వర, కాశీవిశ్వేశ్వర, తూర్పు ప్రాతకోటలో వెలసిన శ్రీగంగా పార్వతి నాగేశ్వరస్వామి వారల సంక్రాంతి తిరుణాలలో బాగంగా బుధవారం రాత్రి 6.30 గంటలకు రథోత్సవ కార్యక్రమము వైభవంగా జరిగింది. జనం అత్యధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిఇపోయిది. పడమర ప్రాతకోటలోని శ్రీనందీశ్వర, కాశీవిశ్వేశ్వర ఆలయ పూజారులు ముందుగా ఎంఎల్ఏ గిత్త జయసూర్య, నంద్యాల టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డికి , సర్పంచ్ పిట్టల శేషమ్మకు పూర్వకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మధు, శ్రీనివాస్, భీమనాయుడు ఆధ్వర్యంలో దుశ్శాలువాలతో వారిని సన్మానం చేశారు. ఈనేపథ్యంలో నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి, బైరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిలకు ఆలయ పూజారులు పూర్వకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంఎల్ఏ గిత్త జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి, ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి, బైరెడ్డి విష్ణువర్ధనరెడ్డిలు రథోత్సవ కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి జనసేన పార్టీ ఏర్పాటు చేసిన కబడీ పోటీలను తిలకించి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, టిడిపి కార్యకర్తలు, జనసేన నాయకులు అభిమానులు సమీపగ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు. రథోత్సవ కార్యక్రమంలో ఏలాంటి సంఘటనలు జరగకుండా మంద జాగ్రత్తగా నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం, టౌవున్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తగిన చర్యలు చేపట్టారు. జూపాడుబంగ్లా ఎఐ లక్ష్మీనారాయణ, బ్రహ్మణకొట్కూరు ఎస్ఐ తిరుపాలు, ఎఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంబరాలతో సంక్రాంతి పండుగ



**రుద్రవరం, జనవరి 15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రుద్రవరంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం సంబరాలతో సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. ఈపండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి పడుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు పలురకాల నృత్యపోటీలు గ్రామ పెద్దలు నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన వారికి తగిన బహుమతులు అయాగ్రామాల్లోని కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే పలు గ్రామాల్లో అనవాయితీగా వస్తున్న పార్వేట కార్యక్రమంలో సాయంకాల సమయంలో సీతారాముల విగ్రహాలను శివపార్వతుల విగ్రహాలను ఉత్సవపల్లకీలో మేళతాళాలతో ఊరేగిస్తు పార్వేట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈపార్వేట కార్యక్రమంలో యువకులకు పరుగుపందెములు నిర్వహించారు. పరుగుపందెంలో గెలుపొందిన వారికి అయా గ్రామాల పెద్దలు ఆలయ ధర్మకర్తలు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామాల్లోని పెద్దలు ఆలయ ధర్మకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఫసల్ భీమీ ప్రీమియం చెల్లింపుకు ఈనెల 16 వరకు గడువు

-పంట భీమా తప్పనిసరి

-ఏవో పవన్‌కుమార్



**వెలుగోడు, జనవరి 15, ప్రభాతవార్త:** వెలుగోడు మండలం రబిలో సాగుచేసిన వరి పంటకు ఫసల్ భీమా యోజన చెలి ంపుకు ఈనెల 16వ తేది వరకు గడువు పొడిగించినట్లు వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. మండలంలో 3500 ఎకరాల్లో సాగుచేసిన వరి పంటకు తప్పనిసరిగా భీమా ప్రీమియం చెల్లించి రైతులందరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని పంట భీమా లబ్ధిపొందాలని ఏవో పవన్ కోరారు.

# కార్గిల్ వీరునికి న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదు

- ప్రజాసంఘాల కూటమి



**ఆళ్లగడ్డ, జనవరి 15, ప్రభాతవార్త:** కార్గిల్ వీరుడు మాజీ సైనికో ఉద్యోగి దౌలత్కాన్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని ప్రజాసంఘాల కుటమి నాయకులు ఖాజీ గౌస్, పెన్నెం సుధాకర్, బరగడ్ల హుస్సేన్‌బాష, బీరువాల బాషలు పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంఒని జేఏసి కార్యాలయంలో జేఏసీ కన్వీనర్ బీరువాల బాష ప్రజాసంఘాల కుటమితో సమావేశం నిర్వహించారు. ఈసందర బ్ంగా వారు మాట్లాడుతూ మండలంలోని దౌలత్ ఖాన్ సైనిక ఉద్యోగి తన ఇంటికి సంబంధించిన పన్ను విషయమై మున్సిపల్ కార్యాలయంలో ఆర్జీ సమర్పించి రోజులు గడుస్తున్నప్పటికి మున్సిపల్ అధికారులు స్పందించకపోగా దౌలత్ ఖాన్ కూతురు ఎదుటనే ఆయనను దూషించారని ఆమె మనోవేధనతో కుప్పకూలిపోవడం బాధకరం అన్నారు. కార్గిల్ యుద్దంలో శత్రు సైనికులతో వీరోచితంగా పోరాడిన సైనిక ఉద్యోగి మునిసపల్ సిబ్బందితో పోరాడలేక నేలకొరగాడని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మున్సిపల్ కమిషనర్‌పై, అలాగే జూనియర్, సీనియర్ అసిస్టెంట్‌లపై శాఖపరమైన చర్యలు తీసుకొని దౌలత్‌ఖాన్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలమహానాడు సభ్యులు చాంద్‌బాషా, నూర్ బాషా, షాషావలి, కరుణాకర్, విజయ్, హ్యూమన్ రైట్స్ సంఘం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమనాయునిపల్లెలో సంక్రాంతి సంబరాలు



**కర్నూలు విద్య, జనవరి 15, ప్రభాతవార్త:** నంద్యాల జిల్ల అవుకు మండలం కొండమనాయునిపల్లె గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన పొట్టెలు పరుగుపందెంలో గెలుపొందిన మునేంద్ర నాయక్ ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈసందర బ్ంగా పరుగుపందెములో గెలుపొందిన మునేంద్ర నాయక్‌కు వై శివారెడ్డి సమక్షంలో రూ.1016లు, పొట్టేల్ ఇవ్వడం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కొండమనాయునిపల్లె గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి



**కొలిమిగుండ్ల, జనవరి15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయిపల్లె గ్రామంలో కీ.శే.అంబటి శివశంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం చింతలాయిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లోని ప్రజలకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి సాధించిన విజయ టీమ్ రూ.10వేలు నగదు బహుమతిని అందజేశారు. అలాగే రెండవ బహుమతి ఆది టీమ్‌కు రూ.5వేలు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబటి చంద్రమోహన్‌రెడ్డి, క్రికెట్ క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొండమనాయునిపల్లెలో పొట్టేళ్ల పరుగు పందెం

**కొలిమిగుండ్ల, జనవరి15, ప్రభాతవార్త:** అవుకు మండల పరిధిలోని కొండమనాయునిపల్లె గ్రామంలో సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా బుధవారం పొట్టేళ్ల పరుగు పందెం నిర్వహించారు. ఈ పొట్టేళ్ల పరుగు పందెంలో మొదటి బహుమతి మునేంద్ర నాయక్ రూ.1016ల నగదు బహుమతిని వై.శివారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండమనాయునిపల్లె గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక కోసం నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు

-కార్యదర్శి అనుమతి పత్రం తప్పనిసరి

**గోనెగండ్ల జనవరి 15 ప్రభాతవార్త :** ఉచిత ఇసుక కోసం తవ్వకాలు, రవాణా లలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ గంగాధర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉచిత ఇసుక కావాల్సినవారు ఆయా గ్రామ సచివాలయం దగ్గరకు వెళ్లి పంచాయతీ కార్యదర్శితో ఇసుక అవసరంను తెలియజేసి లిఖితపూర్వకంగా అనుమతి తీసుకోవాలని అందులో రవాణా వాహనం నెంబరు, డ్రైవర్ వివరాలు, ఎక్కడి నుంచి ఇసుకను తీసుకువెళ్లేది, ఎన్నిట్రిప్పులు కావాలో తదితర వివరాలు వ్రాయించుకోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలన్నారు. అలాగే గ్రామ పరిసరాలలోని వాగులు, వంకలలోని ఇసుకను సొంత అవసరాలకు తీసుకువెళ్లాలంటే మనుషులతో మాత్రమే తొడించి తీసుకువెళ్లాలన్నారు. అయితే సంబందింత సచివాలయం దగ్గర లేదా అన్‌లైన్ ద్వార రిజిస్టేషన్ చేసిన తరువాతనే ఈ పని చేయాలన్నారు. ఆన్‌లైన్‌లో చూపిన ఇసుక రీచ్ దగ్గర ఇసుకను తీసుకువెళ్లవచ్చును. అయితే అందుకు సంబందించి పత్రాలు దగ్గర ఉండాలన్నారు. తోలిన ఇసుక అవసరం అయిన వ్యక్తి ఇంటి దగ్గర మాత్రమే డంప్ చేయాలని కోరారు. బాడుగలకు ఇసుకను తరలించే ట్రాక్టర్ యజమానులు తప్పనిసరిగా తమ ట్రాక్టర్‌కు జీపీఎస్ సౌకర్యం కల్పించుకోవాలన్నారు. ఉచిత ఇసుకను తరలించే వాహనంకు బ్యానర్ తప్పని సరిగా ఉండాలన్నారు. అక్రమ ఇసుక రవాణాకు ట్రాక్టర్‌లను పంపవద్దని ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు. ఉచిత ం మాటున ఇసుకను ఎక్కువ రేటుకు అమ్మకాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# జాతీయస్థాయి మహిళా కబడీపోటీలు నిర్వహించడం స్ఫూర్తిదాయకం

– ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నూనెపల్లె హరినాథ్‌రెడ్డి



**పగిడ్యాల, జనవరి 15,ప్రభాతవార్త:** జాతీయస్థాయి మహిళా కబడీ పోటీలు నిర్వహించడం యువతకు స్ఫూర్తిదాయకమనీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నూనెపల్లె హరినాథ్‌రెడ్డి అన్నారు. పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోటలో వెలసిన శ్రీగంగా పార్వతి నాగేశ్వరస్వామి సంక్రాంతి తిరుణాల సందర్భంగా మంగళవారం సాయంత్రం శ్రీగంగా పార్వతి నాగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జాతీయ స్థాయి మహిళా ఓపన్ కబడీ పోటీలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నూనెపల్లె హరినాథ్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పిట్టల శేషమ్మ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నూనెపల్లె హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంత్రి శుభకాంక్షలు తెలియజేస్తున్నాననీ అన్నారు. గత సంవత్సరం సంక్రాంత్రి పండగను అందరం కలిసి చేసుకున్నాము, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా మీ అందదరి మద్యన సంక్రాంతి పండుగ కలిసి చేసుకోవడం చాలా సంతోషంగావుంది నాకు అన్నారు. ఈ సంవత్సరం ఆర్గనైజర్లు వెరైటీ మహిళా కబడీపోటీల కార్యక్రమం పెట్టడం చాల మంచి కార్యక్రమమన్నారు. అందులో ఉమెన్స్ కబడీ ఉమెన్స్ ఎంపవర్ మెంట్‌ను మనం నిదర్శనంగా తీసుకోవాలి మన గ్రామంలోఉన్న యువతకు ఇది స్ఫూర్తిదాయకమన్నారు. మీరందరు కూడా ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని మీజీవితంలో బాగుపడాలనీ నాగేశ్వరస్వామిని కోరుకుంటునాన్ననీ గ్రామ ప్రజలందరికీ మరొకసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చేసంవత్సరం కూడా సంక్రాంతి పండుగను ఇదేవిధంగా చేసుకుండామనీ కోరుకుం టున్నాననీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నూనెపల్లె హరినాథ్‌రెడ్డి తెలిపారు. హర్యానా వర్‌సెస్ బెంగుళూరు మధ్య జరిగినప్రెండ్లీ మ్యాచ్‌ను ప్రారంబించారు. రెండు జట్లతో హైకోర్టు న్యాయమూర్తి కొంది సేపు కబడీ ఆడి అందరినీ ఆశ్చర్యపరిచారు. జాతీయసా ్థయి మహిళాకబడీ పోటీలను తికించేందుకు అత్యధికసంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం, చిలకల శంకరెడ్డి, అంబటి మోక్షేశ్వరెడ్డి, డి.ఉశేన్‌సాహెబ్, పోలా శివారెడ్డి, చిలుకల వివేక్‌వర్ధన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు క్రీడాబి మానులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నహ్యాట శేషగిరికే మార్కెట్‌యార్డు చైర్మన్ స్థానాన్ని కేటాయించాలి

:- టిడిపి మండల కన్వినర్ తుంబళం తిప్పయ్య



**ఆలూరు,జనవరి 15,ప్రభాతవార్త:** ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ స్థానం ఎస్‌సి రిజర్వుడు కావడంతో హొళగుంద మండలం చిన్నహ్యాట గ్రామానికి చెందిన తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరికి కేటాయించాలని టిడిపి మండల కన్వినర్ తుంబళం తిప్పయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెదేపాలో 1999లో క్రియాశీలక సభ్యుడిగా చేరిన చిన్నహ్యాట శేషగిరి పార్టీకి విశేష సేవలను అందిస్తూ అంచలంచెలుగా దిగువస్థాయి నుంచి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శిగా ఎదిగారన్నారు. దానికి తోడుగా గత 26సం॥లుగా ఆలూరు నియోజకవర్గవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శాసనసభ ఎన్నికలు,స్థానిక సంస్థల ఎన్నికల విజయానికై విశిష్ట ప్రణాళికలను రచించి పార్టీ అభ్యర్థుల విజయానికి తనదైనశైలిలో పాటుపడ్డారన్నారు. తెదేపాలో నిష్కల్మషుడు వివాదరహితుడిగా నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సుపరిచితుడైన విద్యావంతుడు అనుభవజ్ఞుడు రాజకీయ కోవిదుడైన చిన్నహ్యాట శేషగిరి శాసనసభ ఎన్నికల్లో బనగానపల్లె,మంత్రాలయం నియోజకవర్గపు ఎన్నికల సమన్వయకర్తగా కూడా తన సేవలనందించారు. శేషగిరి గతంలో ఎమ్మార్పీఎస్ తాలుక అధ్యక్షుడిగా పనిచేయడంతో పాటు రాష్ట్ర దళిత నాయకులుగా ప్రఖ్యాతిగాంచి,దళిత, బడుగు, బలహీన వర్గాలతో పాటు సకల సమూహాలను సమిష్టిగా సమైక్యతతో ఏకం చేస్తూ సర్వులకు సానుకూలమైన వ్యక్తిగా కార్య సాధకుడిగా ప్రజాపాలనలో తనదైన ముద్ర వేశారన్నారు. కాగా గతంలో ఆలూరు అసెంబ్లీ స్థానానికి ఎస్‌సి రిజర్వుడు స్థానం కేటాయించగా తెదేపా అభ్యర్థిగా మసాల ఈరన్న విజయదుందుబి మోగించి శాసనసభ్యులుగా ఎన్నికైన నాటి నుంచి నేటివరకు ఎస్‌సి రిజర్వేషన్ రాకపోగా ప్రస్తుతం ఆలూరు నియోజకవర్గంలో బలమైన ఓటు బ్యాంకు కలిగిన ఎస్‌సి సమూహాన్ని గుర్తిస్తూ ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ స్థానాన్ని ఎస్‌సిలకు రిజర్వు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అయితే ఇప్పటివరకు ఆలూరు నియోజకవర్గంలోని వివిధ మండలాల వారు మార్కెట్‌యార్డు చైర్మన్లుగా నియమించబడ్డారు. కానీ హొళగుంద మండలానికి ఆలూరు మార్కెట్‌యార్డులో సముచిత స్థానం లభించకపోయినందుకు ఈసారి తప్పకుండ హొళగుంద మండలాన్ని గుర్తిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా మంచి పట్టున్న అపార అనుభవజ్ఞుడు దళిత నాయకులు మరియు టిడిపి సీనియర్ నాయకులైన చిన్నహ్యాట శేషగిరికే తప్పకుండ మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని కేటాయిస్తేనే పార్టీ కోసం పాటుపడిన వారి సేవలకు సరైన గుర్తింపు అభిస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి కూడ్లూరు ఈరప్ప,టిడిపి సీనియర్ నాయకులు తోక వెంకటేష్,యువ నాయకులు గిరి,ఖాదర్‌భాషా,దిడ్డి సిద్దప్ప, వలిభాష,ఐటిడిపి హనుమంతు,టిఎన్ఎస్ఎఫ్ మల్లీ,జమ్మయ్య, బంగారప్ప, గాదిలింగ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు నిదర్శనం సంక్రాంతి..!



**దేవనకొండ,జనవరి15,ప్రభాతవార్త:**ఐక్యతకు నిదర్శనం సంక్రాంతిపండుగ అని ఏఎస్ఐ శ్రీనివా సులు, వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) జిల్లా అధ్యక్షులు వీరశేఖర్‌లు అన్నారు. దేవనకొండలో సిఐటియు, డివైఎఫ్ఐ, వ్యకాస, భారత ప్రజాతంత్ర మహిళా సంఘాల మండల కమిటీల ఆద్వర్యంలో సంయుక్తంగా స్థానికంగా 7,8,10 వవార్డులలోని ప్రజలతో ముగ్గుల,ఆటల పోటీలు నిర్వహిం చారు. సిఐటియు మండల అధ్యక్షుడు పాండు,డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు నాగేంద్రల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, ృసిఐటియు మండల కార్యదర్శి అశోక్,వ్యకాస సీనియర్ నాయకులు యూసుఫ్‌భాష,మహిళా సంఘం నాయకురాలు జ్యోతిలక్ష్మిలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ప్రజానీకానికి రైతాంగానికి అత్యంత ఇష్టపూర్వకమైన పండుగ సంక్రాంతి అని అన్నారు. మనదేశంలోని పండుగలు,పండుగ సందర్భం ప్రజల ఐక్యతకు,సంస్కృతి,సంప్రదాయాలకు మేలుకొలుపుగా ఉంటాయన్నారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేష్, రంగన్న,వ్యకాసనాయకులు వెంకటేష్ ఆచారి,డివైఎఫ్ఐనాయకులు మహేంద్ర ,పెద్దయ్య నాయుడు,మహిళా సంఘం నాయకురాలు ఉమా,వార్డు పెద్దలు జాకీర్,రంగన్న,ఉరుకుంద, రామాంజనేయులు,బడేసాబ్, మాదన్న, కౌలుట్ల,మద్దిలేటి, భాస్కర్,రవితో పాటు పెద్దఎత్తున మహిళలు,యువకులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్‌లోసంక్రాంతిపండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు



**పగిడ్యాల, జనవరి 15,ప్రభాతవార్త;** పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ స్థానాలలో నిలిచిన మహిళలకు నగదు బహుమతులను అనంతపురం జిల్లా రిజిస్ట్రార్ బండి శ్రీనివాసులు అందజేశారు.ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికి ప్రోత్సా హకబహుమతులను బండి శ్రీనివాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బండి జయరాజు, గ్రామ మాజీ సర్పంచ్, శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ డైరెక్టర్ బండి రమమణమ్మ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ధర్మవ్యాధుని ఆశయాలను నెరవేరుద్దాం



**కర్నూలు హాస్పిటల్, జనవరి 15, ప్రభాతవార్త:** ఆర్య కటిక సంఘం యొక్క మూలపురుషుడు శ్రీమన్నారాయణ ఆశీస్సులు పొందిన మహా భక్తుడు ధర్మవ్యాధుని జయంతి సందర్భంగా ఆర్య కటిక సంఘం అధ్యక్షుడు కృష్ణజీరావు అధ్యక్షతన బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం నందు జాతీయ కార్యదర్శి నకాలమిట్ట శ్రీనివాసులు జాతీయ బిసి సంక్షేమ సంఘం సౌత్ ఇండియా ప్రసిడెంట్ శ్రీనివాసులు, సెక్రెటరీ సత్యనారాయయణ, కోశాధికారి బాలాజీ ఆధ్వర్యంలో నివాళ్లు అర్పించడం జరిగింది. ఈసందర ్భంగా వై నాగేశ్వర్‌రావు యాదవ్ మాట్లాడుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘంలో వెనుకబడిన ఉన్న అతితక్కువ జనాభా గల ఆర్య కటిక కులం గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వారిని రాజ్యధికారంలో కుల నిష్పత్తి ప్రకారం భాగస్వామ్యం, ఆర్థిక స్వాలంబన, ఆర్య కటిక సంఘం కార్పొరేషన్ చైర్మన్ కృష్ణజీరావును రికమెండ్ చేయడం జరిగిందన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించేవిధంగా కేంద్ర ప్రభుత్వస్థాయిలో మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి బీసీలు అన్ని కులాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా విద్యాపరంగా, రాజకీయపరంగా ఏదగడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సి ందిగా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాన్ని నెలకొల్పడం జరిగిందన్నారు.

## వైసీపీని బలోపేతం చేస్తాం



**గూడూరు,జనవరి 15, ప్రభాతవార్త:** కోడుమూరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీని బలోపేతం చేస్తామని పంచాయతీరాజ్ విభాగపు జిల్లా అధ్యక్షులు పి.ఎన్ అస్లాం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీకి పూర్వ వైభవంను తీసుకురావాలనే లక్ష్యంతో ఆయా జిల్లాలు, నియోజకవర్గాలు, మండల స్థాయిల్లో పార్టీని పటిష్టవంతం చేసే దిశలో నాయకత్వాల మార్పులు చేర్పులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగమే ఇటీవల కోడుమూరు నియోజకవర్గంలో కూడా వైసీపీ పార్టీ కమిటి నియామకాలు జరిగాయి. వీటిలో భాగంగా జిల్లా పంచాయతీరాజ్ విభాగపు అధ్యక్షులుగా అస్లాం ఎంపిక కాగా మండల వైసీపీ అధ్యక్షులుగా రామాంజినేయులను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కొత్త వైసీపీ రథ సారథులుగా ఎంపికైన అస్లాం,రామాంజినేయులు, గూడూరు మండల వైసీపీ నాయకులంతా కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిని పూలమాలలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం అస్లాం మాట్లాడారు. తమపై పెట్టిన పదవిని ఒమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గత వైభవాన్ని మళ్లీ తీసుకురావడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు వైసీపీ నాయకులు చనుగొండ్ల ప్రతాప్‌రెడ్డి, లక్ష్మన్న,ఖలీల్,భాషా డ్రైవర్, మద్దిలేటి, నందకిశోర్,టీచర్ కిశోర్,మదార్ షాబ్,పత్తిరంగడు,సత్యాలు, షఫి,చికెన్ వలి,హబీబ్,షేక్షావలి,కోడిగుడ్ల రహీం,రషీద్, జహంగీర్,సాలేహా,రేమడ ఖాదర్, సింగనేగేరి గిడ్డయ్య,సింగనగేరి షీలా,బొజుగు ప్రభాకర్, సుధాకర్, రామాంజినేయులు,మునగాల సర్పంచ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు



**ఆస్పరి,జనవరి 15,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కైరుప్పుల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి బీరువాను సిపిఐ జిల్లా కార్యదర్శ బి గిడ్డయ్య,2వ బహుమతి డ్రెస్సింగ్ టేబుల్‌ను గ్రామ మార్కెట్‌యార్డు చైర్మన్ మారన్న రామిరెడ్డి వెంకటేష్,3వ బహుమతి మిక్సీని వైసిపి నాయకులు బిటెక్ వీరభద్రి,4వ బహుమతి రైస్ కుక్కర్‌ను,5,6,7,8బహుమతులను అందచేశారు. ఈ పోటీలలో పాల్గొన్న మహిళలందరికి బండమీద వెంకటేశ్వర్లు సేవా సమితి తరపున కన్సోలేషన్ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గిడ్డయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థి,యువజన,మహిళా సంఘాలు ముగ్గుల పోటీలు నిర్వహించడం శుభపరిణామం అన్నారు. ప్రతిఒక్కరు సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్,కార్యదర్శి వీరేష్,గ్రామ కార్యదర్శి శేఖర్ భాస్కర్,చందు,నవీన్, సురేష్,వీరేష్,శీను, సంపత్, రాజేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దెరాళ్లలో పరుగు పందెం పోటీలు



**దేవనకొండ,జనవరి 15,ప్రభాతవార్త:** మండలంలోని గద్దెరాళ్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ పెద్దలు,యువకుల ఆద్వర్యంలో పరుగు పందెం పోటీలు నిర్వహించారు. పరుగు పందెం పోటీలలో యువకులు ఉత్సాహవంతులు పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. యువకులకు కర్నూలు రోడ్డులోని గద్దెరాళ్ల ద్వారం నుండి ఊరివాకిలి వరకు పరుగు పందెం పోటీలు నిర్వహించగా ఈ పరుగు పందెంలో మొదటి బహుమతి సాధించిన మంగలి మహేష్‌కు రూ.1016లు,రెండో బహుమతి అధిష్ రూ.516లు అందించారు. పరుగు పందెంలో విజేతలుగా నిలిచిన యువకులను పూలమాలతో సన్మానించి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ తలారి చిన్న నెట్టేకల్, వీరకృష్ణయాదవ్, అశోక్ నాయుడు, టైలర్ ఆనంద్,మంగళి అనిల్ కుమార్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు



**కర్నూలు హాస్పిటల్, జనవరి 15, ప్రభాతవార్త:** డిప్యూటి కమిషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కర్నూలు వారి ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె చంద్రహాస్ మరియు సిబ్బంది కలిసి కర్నూలు టౌన్ బంగారుపేట నందు నాటుసారా స్థావరాలపై దాడులు జరిపి బంగారుపేటకు చెందిన నీలి షికారి శాంతమ్మ వద్ద 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసును నమోదుచేయడం జరిగింది. అనంతరం కల్లూరు ఏస్టేట్ నందు బోయ రమణమ్మ వద్ద 24 తెలంగాణ మద్యం సీసాలను (ఎన్‌డిపిఎల్) స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేయడం జరిగింది. ఈదాడుల్లో కర్నూలు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె చంద్రహాస్, సబ్ ఇన్‌స్పెక్టర్ రెహన బేగం, కె నవీన్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కనుమ పండగ....

– ముగిసిన దుర్గా భోగేశ్వరస్వామి, లక్ష్మి చెన్నకేశవస్వామి పార్వేట



**గడివేముల, జనవరి15, ప్రభాతవార్త;**మండల కేంద్రమైన గడివేములలో కనుమ రోజున బుధవారం నాడు లక్ష్మి చెన్నకేశవస్వామి పార్వేట ఉత్సవం కన్నుల పండుగగా జరిగింది. ముందుగా స్వామివారిని పురవీధులగుండా మేళతాళాల మధ్య ఊరేగించి గడివేములలోని పంచముఖీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఉంచి పార్వేట ఉత్సవాన్ని ప్రారంభించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్వేట ఉత్సవం కార్యక్రమంలో యువకులు పాల్గొని గొర్రెను పట్టుకొని సొంతం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని గ్రామంలోని వీధులగుండా ఊరేగింపు నిర్వహించారు. అలాగే గడిగరేవుల గ్రామంలో దుర్గా సమేత భోగేశ్వరస్వామి పార్వేట గ్రామోత్సవం ఘనంగా జరిగింది. సంక్రాంతి, కనుమ సందర్భంగా గ్రామస్తులందరూ కొత్త ధాన్యాలతో, పిండి వంటలు చేసి మూల పెద్దమ్మతల్లి, సుంకులమ్మ తల్లి దేవాలయాల్లో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## 4వ ఎఐటియుసి రాష్ట్ర మహాసభలకు తరలిరండి ..

– జిల్లా ఎఐటియుసి కార్యదర్శి ఎ. ఈశ్వర్ పిలుపు

**కోడుమూరు,జనవరి 15, ప్రభాతవార్త :** విజయవాడలో జరిగే 4వ ఎఐటియుసి మహాసభలకు భారీగా తరలిరావాలని జిల్లా ఎఐటియుసి కార్యదర్శి ఎ. ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఈ నెల 30,31వ తేదిల్లో జరిగే మహాసభల కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలను కోరారు. మహాసభల సందర్భంగా ఆయన కోడుమూరుకు వచ్చిన సందర్భంగా స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగాల బతుకులతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. కార్మిక రంగాలను అణిచి వేసేందుకు కొత్త చట్టాలను అమలులోకి తెచ్చి కార్మికుల జీవితాలను చిన్నాబిన్నం చేసే దిశగా ఆలోచనలు చేస్తుందన్నారు. కార్మిక రంగాలలో నేడు ఆటో కార్మికులను పాలక వర్గాలు అదోగతి పాలుచేస్తుందన్నారు. అనేక కష్టాలతో ఆటో కార్మికులు బతుకులు సాగిస్తుంటే వారిపై కొత్త చట్టాలు అమలులోకి తెచ్చి వారిని జైలు పాలు చేసే విధంగా పాలక వర్గాలు ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే ఆటో కార్మికులకు గొడ్డలి పెట్టుగా మారిన కొత్త జివో చట్టాలైన 21,31లను వెంటనే రద్దు చేయాలని డిమాండు చేశారు. దేశం,రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక రంగాలను దెబ్బతీసే విధంగా పాలన సాగిస్తున్నా పాలక వర్గాల మెడలు వొంచాలంటే కార్మిక లోకం అంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు హజరయ్యే నేతలంతా కార్మిక రంగాల సంక్షేమంపై తీసుకునే భవిష్యత్ కార్యాక్రమాల కార్యాచరణల కోసం సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. అందుకే ఈ మహాసభలకు భారీగా కార్మికులంతా కదిలొచ్చి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు తాలుకా ఎఐటియుసి అధ్యక్షులు ఎం.రాముడు,స్థానిక ఎఐటియుసి నాయకులు ఒబులేషు,చిన్నమద్దిలేటి, నాగరాజు, భాష తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి..



**జూపాడుబంగ్లా, జనవరి 15, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కబడ్డీ క్రీడాకారులకు టీషార్టులు, ప్రదజమ బహుమతి విరాళంగా ఇచ్చిన దాత కోట్ల సంతోష్‌కుమార్ రెడ్డి అన్నారు. జూపాడుబంగ్లా మండలం తరిగోపుల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 10 జట్లు పాల్గొన్నాయి. ముందుగా కబడ్డీ క్రీడలను మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి, నాగార్జునరెడ్డి, మహేశ్వరరెడ్డి, దొరబాబురెడ్డి, కోట్ల ఆదినారాయరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు యువకులకు శారీరక,మానసిక, ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. యువకులు గ్రామస్థాయికే పరిమితం కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో యువకులు రాణించాలన్నారు.ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సి న అవసరం వుందన్నారు. శరీరానికి సరైన వ్యాయమం లేకపోతే రోగాల బారిన పడే ప్రమాదం వుందన్నారు. ఈ కార్యక్రమంలో హరినాదజరెడ్డి,కోట్ల నారాయణ తరెడ్డి, కుర్వ శ్రీరాములు, సర్పంచ్ అంజనమ్మ, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నార

## ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ రేసులో ఆస్పరి..సంజన్న

:- గతంలో ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గా పనిచేసిన సంజన్న

:- యువతకు మార్కెట్‌యార్డు చైర్మన్‌గా అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా..

**ఆలూరు,జనవరి 15,ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గ మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఈసారి ఎస్‌సి రిజర్వుడు కావడంతో ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలానికి చెందిన సంజన్న హర్షం వ్యక్తం చేశారు. అయితే ఈసారి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి కోసం ఎస్‌సి సామాజిక వర్గంలో చాలామంది పోటీ పడుతున్నారు. కాగా ఇదే మార్కెట్‌యార్డు చైర్మన్ పదవికి తాను కూడా పోటీలో ఉన్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బుధవారం ప్రభాతవార్తతో సంజన్న మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఆస్పరి మండలం నుండి తాను ప్రాతినిధ్యంవహిస్తూ ప్రజా ఉద్యమాలు, పత్రికారంగంలోనూ ఎంతో అనుభవంతో మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. పట్టభద్రుడిగా ఉండి 2004నుండి పార్టీలో క్రియాశీలకంగా పనిచేసినందుకు గాను గతంలో 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వంలో ఆలూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గా పనిచేసి సేవలందిం చానన్నారు. అంతేకాకుండ గతంలో తెదేపాకు వెన్నుదన్నుగా ఉండి నియోజకవర్గంలో పార్టీ నిర్వహించే ఎన్నో కార్యక్రమాలను సైతం తాను ముందుండి నడిపించానన్నారు. 2006లో జడ్పిటిసి ఎన్నికల్లో మాజీ మంత్రి మారెప్ప సోదరుడికి వ్యతిరేకంగా జడ్పిటిసిగా పార్టీ పరంగా పోటీ చేసినట్లు తెలిపారు. 2016లో ఏపి మోడల్ స్కూల్ ప్రథమ చైర్మన్‌గా కూడా పనిచేసినట్లు తెలిపారు. 2014లో జన్మభూమి కమిటీలో మెంబర్‌గా కూడా తన సేవలు అందించానన్నారు. వీటన్నింటితో పాటు తన కుటుంబం కూడా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేయడంతో పాటు తన తల్లి కోటి తాయమ్మ 2013 నుండి 2018వరకు ఆస్పరి సొసైటీ డైరెక్టర్‌గా తర్వాత ఆస్పరి మేజర్ గ్రామ పంచాయతీలో రెండుసార్లు వార్డుమెంబర్‌గా సేవలందించారన్నారు. తెదేపా సార్వత్రిక ఎన్నికల్లో రెండుసార్లు కూడా పార్టీ నియమించిన అభ్యర్థి వీరభద్రగౌడ్,కోట్ల సుజాతమ్మల గెలుపు కోసం అహర్నిషలు కృషి చేశానన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ సూచించిన మేర వైకాపా ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డు చెబుతూ తెలుగుదేశం పార్టీ పరంగా పోరాటాలతో పాటు ధర్నాలు,రాస్తారోకోలు చేపట్టామన్నారు. వైకాపా ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు సిద్దం చేసిన బాదుడే బాదుడు,ఇంటింటికి తెలుగుదేశం,వస్తున్నా మీకోసం,జన్మభూమి,చంద్రబాబు పాదయాత్ర,నారా లోకేష్ చేపట్టిన యువగళంలో చురుగ్గా పాల్గొంటూ అప్పట్లో ప్రజల్లో చైతన్యాన్ని కూడా తీసుకొచ్చినట్లు తెలిపారు. అంతేకాకుండా తాను తెదేపాలో ఉన్నందువల్ల కాంగ్రెస్,వైకాపా ప్రభుత్వాలు అధికారంలో వచ్చినప్పుడు తనపై అక్రమ కేసులు బనాయించి పలుమార్లు జైలుకు కూడా వెళ్లిన సంఘటనలు లేకపోలేదని తెలిపారు. తనకు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తెదేపాలోనే తమ బంధువర్గం ఉందని అలాగే అక్కడి తెదేపా పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలతో అనుబంధం ఉందన్నారు. తన అభ్యర్థిత్వాన్ని మెచ్చుకుని ఆలూరు మార్కెట్‌యార్డు పదవి కోసం తమవంతు కూడా పార్టీ పెద్దలతో మాట్లాడి తనకు బలం చేకూరుస్తామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ప్రజా ఉద్యమాలతో పాటు పత్రికారంగంలో పనిచేసిన అనుభవంతో పట్టభద్రుడిగా ఉండి వెనుకబడిన ఆలూరు నియోజకవర్గంలో మార్కెట్‌యార్డుకు తనను గుర్తించినట్లయితే అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని కావున పార్టీ పెద్దలు,స్థానిక నేతలు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి తనకు ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్‌గా అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి




**హొళగుంద,జనవరి 15,ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా తెలుగు యువత కార్యదర్శి వాల్మీకి సురేంద్ర,సుధాకర్,ఎస్ఎంసి చైర్మన్ ద్వారకానాథ్,టిడిపి సీనియర్ నాయకులు కాకి సీతయ్య,యువ నాయకుడు తిక్కస్వామి,మైనార్టీ నాయకుడు ముల్లా మోయిన్,జనసేన కన్వినర్ అశోక్,కోకన్వినర్ వరాల వీరేష్‌లు అన్నారు. సంక్రాంతి సెలవుల సందర్భంగా దేవేంద్ర బసవ జ్ఞాపకార్థంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన హొళగుంద ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ప్రముఖ పారిశ్రామికవేత్త,తెదేపా యువ నాయకుడు మొదటి బహుమతి రూ.10వేలు,రెండో బహుమతి రూ.5వేలు అందించడం జరిగింది. భవిష్యత్తులో క్రీడాకారులకు తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత జిల్లా కార్యదర్శి వాల్మీకి సురేంద్ర మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. యువకులు అహ్లాదకరమైన వాతావరణంలో క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలన్నారు. గత మూడురోజులుగా జరిగిన పోటీల్లో బుధవారం ఫైనల్‌లో ఓజి 11 వర్సెస్ విరాట్ 11 టీంలు పోటీపడగా మొదటగా బ్యాటింగ్ చేసిన ఓజి 11 10ఓవర్లకు 106పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విరాట్ 11 6.1ఓవర్లలో 112 పరుగులు చేసి విజేతగా నిలిచిందన్నారు. ఈ మ్యాచ్‌లో క్రీడాకారుడు మనోజ్ 23బంతులలో 75పరుగులు చేయడంతో ఇంకా 3.5బంతులు ఉండగానే విజయం సాధించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఆర్గనైజర్లు వారిస్,శీను,శాలిఅమన్,సిద్దు, గౌస్,దేవరాజ్, మల్లికార్జున,రౌఫ్,అబ్రార్‌లు మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన గ్రామ ప్రజల,పెద్దలు,తోటి క్రీడాకారులకు,హెచ్ఎం నజీర్ అహ్మద్,ఎస్ఐ బాల నరసింహులు,మాజీ సర్పంచ్ రాజాపంపన్నగౌడ్,టిడిపి మండల కన్వినర్ తిప్పయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## క్రీడారంగంతో పాటు చదువులో కూడా విజేతలుగా నిలవాలి

**ఆదోని,జనవరి 15,ప్రభాతవార్త:** విద్యార్థులు క్రీడారంగంతో పాటు చదువులో కూడా విజేతలుగా నిలవాలని సిఐటియు జిల్లా నాయకులు రామాంజనేయులు,మాజీ డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మన్న,సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు,డివైఎఫ్ఐ నాయకులు వెంకటేశులు అన్నారు. ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆద్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా పార్వతిపురం గ్రామంలో ఎంజి బాయ్స్ మరియు యువశక్తి విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటాపోటీగా సాగిన ఈ పోటీల్లో ఎంజి బాయ్స్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుని క్రీడల్లో,చదువుల్లో,పోరాటాల్లో భాగస్వాములై దేశ నిర్మాతలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్ని,రమేష్,మంజు,హరి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం



**బసాపురం(మంత్రాలయం),జనవరి 15,ప్రభాత వార్త:** క్రీడల్లో గెలుపోటములు సహజమేనని వైసిపి మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన జట్లకు నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంపురం శ్రీ రామలిం గేశ్వరస్వామి జతర సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించామన్నారు.క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఉండాలన్నారు.అనంతరం విజయం సాధించిన ఎస్‌బి లైన్ ్స జట్టుకు రూ.15,000 రన్నర్ భీమ జట్టుకు రూ.10,000 లను ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్‌లు నాగరాజు,హేమంత్, భీమ, ఉరుకుంద, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- ప్రతియేటా ముగ్గుల పోటీలను చేపడతాం
- రైతు సంఘం నాయకులు, గ్రామపెద్దలు
- ముగ్గుల పోటీల్లో చురుగ్గా పాల్గొన్న మహిళలు



**కౌతాళంరూరల్, జనవరి15, ప్రభాతవార్త;** మండలంలోని బదినేహాల్ గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. సా ్థనిక శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం ముందు మహిళలకు సంక్రాంతి పండగ ముగ్గులను చేపట్టగా, అధిక సంఖ్యలో మహిళలు, బాలికలు పాల్గొని ముగ్గులు వేసి తమ ప్రతిభను కనబరిచారు. గ్రామీణ ప్రాంతాల్లో కలను, కళాకారుల ను ప్రోత్సహించేందుకు రైతు సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి అత్రిగౌడ్ యూత్ ప్రకటించారు. మసీదు రాధకు శ్రీ వీరభద్రగౌడ్ చేతులమీదుగా బహుమతిని అందజేశారు. రెండో బహుమతి బావిగడ్డ జయసుధకు టీడీపీ నాయకులు ఎం.నరసింహులు, రైతు సంఘం నాయకులు బి.ఈరన్న చేతులమీదుగా అందజేశారు. మూడో బహుమతి బావిగడ్డ లక్ష్మికి విశ్వనాథరెడ్డి చేతులమీదుగా, నాలుగో బహుమతి బోయ కుసుమకు రైతు సంఘం నాయకులు ఉలిగయ్య చేతులమీదుగా, ఐదో బహుమతి కురువ లితికకు విక్రమ గౌడ్ చేతులమీదుగా అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ లస్కర్ పీరుసా చిరు కానుక అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఈరన్న, ఉలిగయ్య, అత్రిగౌడ్ యూత్, గ్రామపెద్దలు వీరభద్రగౌడ్, ఎం.నరసింహులు, విశ్వనాథరెడ్డి, బి.వి.విక్రమ్ వల్లభగౌడ్, శివకుమార్, లస్కర్ పీరుసాబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతియేటా రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు చురుగ్గా ముగ్గుల పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారని చెప్పారు.

# హర..హర మహదేవ.. శంభో శంకర..!







- మారుమ్రోగిన శివనామస్మరణం
- అశేష భక్తుల నడుమ కదిలిన మహారథోత్సవం
- రథోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

**ఎమ్మిగనూరు క్రైం, జనవరి 15 ప్రభాతవార్త:** హర..హర మహదేవ శంభో శంకర..మము చల్లంగ బ్రోవుమయ్యా..నీలకంఠ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నామస్మరణంతో నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం ఎమ్మిగనూరు పట్టణంలోఅంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం వేద పండితుల మంత్రోచ్చారణ.. మంగళ వాయిద్యాల నడుమ సాగిన శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం భక్తజన సంద్రంగా మారింది. అశేష భక్తుల హర్షధ్వానాల మధ్య జాతర సంబరం అంబరాన్నంటింది. సాయంత్రం 6 గంటలకు మొదలైన మహా రథోత్సవంలో దాదాపు లక్షల్లో భక్తులు పాల్గొ న్నారు. ముందుగా ఆలయంలో కొలువైన శ్రీనీలకంఠునికి పురోహితులు విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం తేరుబజారు వరకు ఉత్సవమూర్తి ముక్కంటిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. స్వామిని పీఠంపై అధిష్టింపజేసి హోమం చేపట్టారు. పూర్ణకుంభంతో స్వామికి నైవేద్యం సమర్పించి హోమం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని మహారథోత్సవంపై అధిష్టింపజేసి హారతిపట్టారు. రథం లాగి స్వామి కృపకు పాత్రులయ్యేందుకు భక్తులు పోటీ పడ్డారు. రథోత్సవం శ్రీమార్కెండేయ స్వామి ఆలయం వరకు చేరుకోగానే స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నుంచే కాకుండా కర్ణాటక, మహరాష్ట్ర, తమిళనాడు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు తరలిరావడంతో ఎమ్మిగనూరు పట్టణం కిక్కిరిసి పోయింది. అంతేకాకుండా ఆలయ అర్చకులు విశేష పూజలు, గోరవయ్యల నృత్యాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి.

**– రథోత్సవంను తిలకించిన ప్రముఖులు..!**

ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీనీలకంఠేశ్వర స్వామి రథోత్సవం సంధర్బంగా ప్రముఖులు దర్శించుకున్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయనాగేశ్వరా ఒడ్డి, మంత్రాలయం టిడిపి ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇంచార్జీ వీరభద్ర గౌడ్, జిల్లా అధ్య క్షుడు తిక్కారెడ్డి, కర్నూలు ఎంపి బస్తీపాటి కురువ నాగరాజు, వైసిపి సినియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, వైసిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జీ బుట్టారేణుకా, బుట్టా శివ నీల కంఠ, తదితరులు పాల్గోన్నారు. ఎలాంటి అవచనీయ సంఘ టనలు జరగకుండా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అధ్వర్యంలో ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు, సిఐ శ్రీనివాసులు, రూరల్ సిఐ సంక్షములో పట్టిష్ట బదోబస్తు నిర్వహించి ప్రశాంతముగా ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# గుడిలోని హుండీలను మింగేస్తున్న అధికారిని నియమించడం సిగ్గుచేటు

: సస్పెండ్‌చేసిన అధికారిని స్థానికులు గడ్డితిని నియమించడం విచారకరం
: అధికారిపై చర్యలు తీసుకోవాలనీ సిఎం, ఆశాఖమంత్రికి ఫిర్యాదు చేస్తాం
- మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి ధ్వజం



**పగిడ్యాల, జవనరి 15,ప్రభాతవార్త** గుడిని గుడిలోని తింగాలను హుండీలను మింగేస్తున్న నందికొట్కూ నియోజకవర్గం లోని ఆలయాలలో విదులు నిర్వహిస్తున్న అధికారి వెంకటరమణను నియమించడం సిగ్గుచేటనీ, సస్పెండైనా అయనను స్థానికులు గడ్డితిని మరల నియమించడం విచారకరమనీ అధికారిపై చర్యలు తీసుకోవాలనీ కోరుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదయశాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తున్నామనీ టిడిపి రాష్ట్రమాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్‌ఏబైరెడ్డి రాజశేఖరెడ్డి ఆరోపించారు. పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలోని శ్రీనందీశ్వర,కాశీవిశ్వేశ్వర సంక్రాంతి తిరుణాల సందర్భంగా బుధవారం ఆయన విచ్చేసిన సందర్భంగా ఆలయ పూజారులు బైరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అంతరాష్ట్రస్థాయి వృషభరా జముల బలప్రదర్శన పోటీలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బైరెడ్డి రాజశేఖరెడ్డి మాట్లాడుతూ అతిప్రాచీనమైన ప్రాంతం కృష్ణనది వడ్డున నందికొట్కూరు నియోజకవర్గం కలదనీ, అనేక పూరతనమైన దేవాలయాలు ఉన్నాయన్నారు. తర్తూంలో రంగస్వామి ఆలయం, నందికొట్కూరులో సూర్యనారాయణ దేవాలయం, ముచ్చు మర్రిలో వేణుగోపాల ఆలయం, ప్రాతకోటలో శివాలయాలు ఉన్నాయనీ, కొళ్లం భారతీ సర్వతి ఆలయం, తెలంగాణ రాష్ట్రంలోని బాసరలో వుందనా న్నరు. తర్తూరులో గాడిపాట్లో వెలసిన రంస్వామి ఆలయాన్ని నేను ఎంఎల్‌ఏగా ఉన్నపుడు అదేవిధంగా మాజీ మంత్రి బైరెడ్డి శేషశయనారెడ్డి ఆలయాల అభివృద్దిని సొంత ఖర్చులతో చేశానన్నారు. ఆధ్యాత్మిక ఉన్న ప్రాంతమనీ ఈలాంటి ప్రాంతంలో ఈఓగా పనిచేస్తున్న వెంకరమణ దేవాలయలో ఉన్న హుండీలను ఎత్తుకొని పోయి అవినీతికి పాల్పడి సస్పెండు అయ్యాడన్నారు. ఆయన పైన ఎన్నో ఆరోపణలు ఉన్నాయి, ఈ లాంటి సస్పెండు అయిన అధికారిని ఇక్కడనే నియమించడం అశ్చర్యానికి గురయ్యాన న్నారు ఎన్నోరూమర్స్ వినిపిస్తున్నాయి, స్థానికులకు గడ్డివేసి మరీబాధ్యతలు చేపట్టారన్నారు. ప్రభుత్వం చర్యలు పై తీసుకోవలసిన అవసరం ఎంతైనావుందనీ, ఈలాంటి అద్భుతమైన దేవాలయాలు ఉన్న చోట సస్పెండు అయిన అదికారిని నియమించారనీ ఆరోపించారు. ఈయన వ్యవహారశైలిపై రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు, దేవాదాయ శాఖమంత్రి దృష్టికి తీసుకెళ్తామనీ బైరెడ్డి రాజశేఖరెడ్డి తెలపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు అశోకరత న్నం, మాజీ జెడ్పీటిసిలు చిమ్మె బిచ్చన్న, నాగేశ్వరావు, పగిడ్యాల మాజీ సింగిల్ విండో చైర్మెన్ శ్రీనివాస నాయుడు, డాక్టర్ కాకరవాడ వెంకటస్వామి, థశరత రామిరెడ్డి, రాముడు, టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కనుమ సందర్భంగా గోపూజ మహోత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి15,ప్రభాతవార్త** కనుమ పర్వదినాన్ని పురస్కరించుకోని దేవస్థానం బుదువారంనాడు ఆలయప్రాంగాణంలోని శ్రీ గోకులంలోనూ మరియు దేవస్థానం గో సంరక్షణశాలలోనూ ప్రత్యేక గోపూజ మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలందేవస్థానం ఈఓ యం.శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ విశేష కార్యక్రమంలో ముందుగా ఆలయంలోని శ్రీగోకులం వద్ద లోక కల్యానాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండింతులు పూజ సంకల్పాన్ని పఠించారు. తదుపరి విశేష పూజలు,గోవులకు సంప్రదాయబద్దంగా పూజాదికాలు నిర్వహించడం జరిగింది. కాగా మన వేద సంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉంది. అంతే కాకుండా గోపూజను అచరించడం వలన లోకం సుబిక్షంగా ఉంటుందని శాస్త్రాలు పేర్కంటున్నాయి.

## శ్రీశైల మల్లన్న దర్శించుకున్న ఏపి హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి15, ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను బుదువారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ వెంకట జ్యోతిర్మయి మల్లన్న దర్శనార్ధమై శ్రీశైలంకు చేరుకున్నారు. తదుపరి ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న వారికి ఆలయ ఈఓ,యం.శ్రీనివాసరావు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకు న్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేదాశీర్వాచనములు వల్లించగా,అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు. తదుపరి ఆలయ ఈఓ లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## కృష్ణాపురం గ్రామంలో ప్రారంభం కాబోతున్న నూతన సీసీరోడ్ల పనులు

: గ్రామ టిడిపి నాయకుడు మూగి శివారెడ్డి
: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధి

**ఆత్మకూరు,జనవరి15,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని ఆత్మకూరు మండల పరిధిలోని కృషా ణపురం గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు మూగి శివారెడ్డి పేర్కొన్నారు. బుదవారం గ్రామంలో జెసిబి సహాయంతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మట్టి పనులను చేపట్టారు. ఈ సందర్బంగా గ్రామ టిడిపి నాయకులు మూగి శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా నేటి నుంచి రూ.15లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్నామన్నారు. గ్రామ ప్రజలకు సీసీరోడ్డు, డ్రైనేజి కాల్వలు, పలు మౌళిక సదుపాయాలు కల్పించడంలో టిడిపి ప్రభుత్వం ముందుంటుందని వివరించారు. త్వరలోనే గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే విదంగా ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని తెలియజేశారు.




# రోడ్లు భవనాల శాఖాధికారుల జాడెక్కడా..!

- జీతాలిక్కడా.. విధులక్కడా..!!
- స్వంత భవనం లేక విశ్రాంతి భవనాన్ని కార్యాలయంగా మార్చిన అధికారులు
- అధికారుల్లేక వెల వెలబోతున్న కుర్చీలు



**కోడుమూరు,జనవరి 15, ప్రభాతవార్త ః** కోడుమూరు నియోజకవర్గ కే ంద్రంలో ప్రజల సౌకర్యార్థంకై ఆయా ప్రభుత్వ సబ్‌డివిజన్ కేంద్రాలు ఏర్పాటు చేసినా.. ఆ కేంద్రాలల్లో పనిచేసే అధికారుల్వెరో.. ఇక్కడ ఎవ్వరెవ్వరుంటారో..! వారు ఏ సమయంలో వచ్చి ఎంత వరకుంటారో .., తెలియక నియోజకవర్గ ప్రజలంతా ఆ అధికారుల కోసం ప్రదక్షణలు చేయడం తప్పా .. వారికి అధికారుల జాడలు కనిపంచక పోవడం గమనార్హం. ఆ శాఖలో పని చేసే అధికారుల కోసం ప్రతి రోజు కాళ్లరిగేలా తిరిగినా వారి దర్శనాలు కనిపించవు. అందుకే ఆ అధికారుల కోసం రావడమే మానేశారనే చెప్పాలి. అదేదో కార్యాలయం కాదు .. నిత్యం ప్రజలకు అవసరముండే రోడ్లు, భవనాల శాఖనే చెప్పాలి. ఈ శాఖలో పనిచేసే డి.ఇ స్థాయి నుంచి కింది స్థాయిలో ఉండే వాచ్‌మెన్ వరకు కార్యాలయంను తొక్కి చూసే వారెవ్వరూ లేక పోవడం శోచనీయం. వీరంతా ఇక్కడే పనిచేస్తున్నట్లుగా చూపించుకుంటూ వారి విధులన్నీ కర్నూలు డివిజన్ కేంద్రంలో పనిచేస్తూ జీతాలు తీసుకుంటున్నట్లు సమాచారం. దీంతో అధికారుల జాడల్లేక పోవడంతో కార్యాలయంలో ఉన్న కుర్చీలు వెలవెలబోతున్నాయి. ప్రస్తుతం ఈ కార్యాలయంకు దినకూలీగా పనిచేసే వో చిన్నపాటి ఉదో ్యగే పెద్దదిక్కు కావడం మరో విశేషం. ఎవరైనా మా ఊరికి రోడ్లు లేవు,రోడు్ల అధ్వాన్నంగా ఉన్నాయని కార్యాలయంకు వచ్చి సమస్యలు చెప్పే జనాలకు ఈ విషయంను తాను అధికారుల దృష్టికి తీసుకుపోతానని చెప్పడమే తప్ప మరో సమాధానం లేదనే చెప్పాలి.

**కార్యాలయం ఎక్కడుందో.. కనుక్కోండి చూద్దాం..ః** కార్యాలయంకు వచ్చే వారికి ఇక్కడి ఆర్‌అండ్‌బి అధికారులు క్విజ్ పెట్టినట్లుగా చేశారనే చెప్పాలి. ఈ కార్యాలయంకు వచ్చే వారికి కార్యాలయం బోర్డు బయట ఉన్నట్లు ప్రధాన రహదారిలో కనపడినా.. కొంత సేపు వెత్తుకిన తరువాత వారికి ఎదురుగా కనపడే ఎలాంటి బోర్డు ఆనవాలు లేనిదే ఆర్‌అండ్‌బి కార్యాలయం తెలుసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఎవరైన కొత్త పాత వారు వచ్చి కోడుమూరు ఆర్‌అండ్‌బి కార్యాలయం ఎక్కడ ఉందో తెలుసుకోవాలంటే వారికి ఎక్కడుందో .. కనుక్కోండి చూద్దాం... అనే రీతిలో అధికారులు క్విజ్ పోటీ పెట్టినట్లు తెలుస్తోంది. ఇలా ఎవరకి ఇక్కడ కార్యాలయం ఉందా లేదా అనేది తెలుసుకోవడానికి వీలు లేకుండా చేస్తూ విధులకు డుమ్మాకొడుతున్నారనే విమర్శలు గుప్పుమంటు న్నాయి. వీటిపై జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పర్యవేక్షణలు లేక పోవడంతోనే కోడుమూరు ఆర్‌అండ్‌బి అధికారులు విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం



వహిస్తున్నట్లు తెలుస్తోంది.

**విశ్రాంతి భవనాన్ని ఆర్‌అండ్‌బి కార్యాలయంగా మార్చిన అధికారులు ః** కోడుమూరు నియోజకవర్గ కేంద్రంలో గత రెండు దశాబ్దాల కాలంగా ఏర్పాటు చేసిన ఆర్‌అండ్‌బి శాఖ కార్యాలయం విధులన్నీ ప్రభుత్వ విశ్రాంతి భవనంలోనే కొనసాగిస్తున్నారు. ఈ కార్యాలయంకు గతంలోనే అనేక సార్లు స్వంత కార్యాలయం ఏర్పాటుకై నిధుల కోసం అప్పట్లో ఇక్కడ పనిచేసిన అధికారులు ప్రతి పాదనలు తయారు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయిన సందర్భాలు ఉన్నాయి. అయితే వాటిపై ఇంత వరకు ఏ ప్రభుత ్వం నుంచి స్వంత భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేసిన దాఖలాలు లేవు. అందుకే ఇక్కడి అధికారులు విశ్రాంతి భవనాన్ని రోడ్లు భవనాల శాఖగా మార్చిన పరిస్థితులు ఉన్నాయి. గతంలో ఇక్కడ ఉన్న ప్రభుత్వ విశ్రాంతి భవనం వల్ల ప్రభుత్వానికి ఆదాయ మార్గాలు సమకూరేయి. ఆ ఆదాయాలను ప్రస్తుతం ఈ భవనంలో ఆర్‌అండ్‌బి కార్యాలయం ఏర్పాటు చేయడంతో ఆ ఆదాయానికి గండిపడడమే గాక ఇక్కడ ప్రభుత్వ విశ్రాంతి భవనం లేక పోవడంతో విఐపీలకు విడిది లేకుండా పోయింది.

## వెల్దుర్తి హైవేలో కారు ఢీ కొని విద్యార్థి మృతి



**వెల్దుర్తి,జవరి15,ప్రభాతవార్త** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారిపై బుధవారం కారు ఢీ కొన్న ప్రమాదంలో వెల్దుర్తికి చెందిన బోయగిరి(10) అనే విద్యార్థి మృతిచెందాడు. వెల్దుర్తికి చెందిన బోయ వెంకటేశ్వర్లు,కళ్యాణి దంపతుల 3వ కుమారుడు బోయగిరి పట్టణంలోని అమరావతి ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. సం క్రాంతి సెలవులు రావడంతో హైవేలో ఉన్న తన పెద్దనాన్న సర్వీసింగ్ సెంటర్ వద్దకు వెళ్లి తిరిగి వచ్చేందుకు రోడ్డు దాటుతున్న సమయంలో హైదరాబాద్ నుంచి బెంగుళూవరు వైపుకు వెళ్తున్న కారు వేగంగా ఢీకొనడంతో తీవ్ర రక్తగాయాల పాలైన ఆ విద్యార్థి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు హైవేకు వచ్చి మృతదేహం వద్దకు చేరుకొని అల్లారు ముద్దుగా చూసుకున్న తమ పిల్లాడు ఇలా విగతజీవిగా పడిఉండడంతో వారు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో పండుగ పూట ఆ ఇంట విషాదం నెలకొంది. ఈ ప్రమాదంపై వెల్దుర్తి ఎస్పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తూర్పు ప్రాతకోటకు చేరుకున్న ఎపి హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్‌రెడ్డి



**పగిడ్యాల, జనవరి 15,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నూనెపల్లె హరినాథ్‌రెడ్డి నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోటలోని ఆయన స్వగృహానికి మంగళవారం చేరుకున్నారు. శ్రీగంగా పార్వతీ సమేత శ్రీనాగేశ్వరస్వామి తిరుణాల సందర్భంగా స్వగృహానికి వచ్చారు. దీంతో పోలీసులు గౌరవవందనం చేశారు. ఈ నేపథ్యంలో నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం హైకోర్టు న్యాయమూర్తి హరినాథ్‌రెడ్డికి పూలమాలలువేసి బొకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యంతోపాటు ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## యువత క్రీడల్లో కూడా రాణించాలి..!



**ఆదోని,జనవరి 15,ప్రభాతవార్త** యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని వన్‌టౌన్ సిఐ శ్రీరామ్,బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ,ప్రముఖ పారిశ్రామి కవేత్త,బిజెపి నాయకులు విట్టా రమేష్‌లు అన్నారు. బిజెవైఎం ఆద్వర్యంలో బిజెవైఎం కమల్ కప్–2025 నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుండాల న్నారు. క్రీడలు ఆడడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. అలాగే గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ పోటీల్లో విజేతలకు లవ్లీ జట్టు–11కు విట్టా రమేష్ రూ.11,111,ట్రోఫీ,రన్నర్ రోహిత్ జట్టు–11కు ఎంపిపి దానమ్మ పంపాపతి రూ.5,555లు,ట్రోఫీలు అందచేశారు. బోయ మహదేవ,కురువ వేణుగోపాల్‌లు కలిసి మూడో బహుమతిని ఎన్.హెచ్ జట్టు–11కు రూ.3,333లు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్రకుమార్, అసెంబ్లీ కో–కన్వీనర్ నాగరాజుగౌడ్,కౌన్సిలర్ సురేష్,దేశాయ్ చంద్రన్న,మధు మాధవ్,రసాలే గోవిందరావు,వేణుగోపాల్,మహదేవ్, మణికంఠ, నాగార్జున,కిరణ్,కాశీ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసి కెనాల్ సబ్ కాలువపై 3సెంట్ల స్థలం కబ్జా..!?

: మూడు సెంట్ల స్థలము కోసం ముపేట దాడి
: స్థలం అక్రమణ కోసం దొడ్డిదారిలో దారి ఏర్పాటు?
: పట్టించుకోని అధికారులు



**నంద్యాల, జనవరి 15,ప్రబాతవార్తప్రతినిధి** నంద్యాల పట్టణం జిల్లా కేంద్రము అయినప్పటి నుండి గజము స్థలము కనిపిస్తే చాలు దానిని ఎలాగై అక్రమించడానికి కబ్జాదారులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. దానినీ సొంత చేసుకునేందుకు ఎన్ని కుయుక్తులు అయిన పడితున్నారు. అది సామాన్యులైదనా,పోరం బోకు స్థల ం అయిన సరే ఎలాగైన తమ సొంతం చేసుకునేందుకు ఎన్ని అక్రమ మార్గాలకైన వెనుకాడటము లేదు. అలాంటి సంఘటన నూనెపల్లె సమీపములోని కెపి కెనాల్ అయకట్టు సమీపములో కేవలము మూడు సెంట్ల స్థలము కోసం కబా ్జదారులు పడరాని పాట్లు పడుతున్నారని తెలుస్తోంది. పూర్తి వివారలోకి వెళ్లితే నంద్యాల పట్టణంలోని నూనెపల్లె సమీపములోని కెపసి కెనాల్ అయకట్టు పోరం బోకు స్థలముపై ఒక ప్రముఖ వ్యాపారి కన్నెశాడు. అనుకున్నదే తరువాయి అక్కడున్న 3 సెంట్ల పోరం బోకు స్థలానికి అక్రమించుకోవడనికి అయకున్న సర్వశక్తులు ఒడ్డుతున్నారని సమాచారము దానిని అక్రమించుకోవడానికిదొడ్డి దారిన అక్కడికి చేరుకోవడానికి ప్రత్యేకంగాదారి నిర్మాణ చేసుకుంటున్నా పట్టించుకోనే నాదుడు లేదు. నూనెపల్లె కెసి కెనాల్ కాల్వ అనుకుని సర్వేనెంబరు 378–ఎ3నెంబరు 3 సెంట్ల పోరంబోకు స్థలము ఉంది. ఈ స్థలము ఇంత వరకు ఎవరిది అనేది ఎవకి తెలియదు. అసలు ఇది ప్రవేటు స్థలమా, లేక పోరం బోకు స్థలమా అనే విషయం ఎవరికి తెలియరాదాయే ముఖ్యంగా ప్రభుత్వం స్థలం అని అదికారులు అని కాదు కాదు 1978లో మా పూర్వికులు కొనుగోలు చేశారని కొందరు అంటున్నారు. అప్పట్లో ఎవరి వద్ద కొన్నారో డాక్యుమెంట ఉన్నాయో స్థలం రిజిస్టరు చేసుకున్నారా అనేది కూడా తెలియని సమాచారము వాస్తవానికి అస్థలము ఎవరిది అయితే గుట్టుగాదొడ్డిదారిన రహదారి ఎందుకు నిర్మిస్తున్నారనేది ప్రశ్న అయితే కెసి కెనాల్ అయకుట్ట స్థలము అనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇంతకి అస్థలం పోరంబోకు స్థలమా లేక ప్రవేటు స్థలమా అనేది నిగ్గ తేల్చాల్సింది రెవెన్యు అదికారులే మరని తేల్చుతారిన లేక గుట్టుచప్పేడు కాకుండా వారి వాటా వారు తీసుకుని మిన్నకుంటారా. వేచి చూద్దాం?




## శ్రీశ్రీశ్రీ అవధూత రామిరెడ్డి తాత ఆరాధన మహోత్సవం



**కర్నూలు అర్బన్, జనవరి 15, ప్రభాతవార్తః** కల్లూరులోని 32వ వార్డులో శ్రీశ్రీశ్రీ అవధూత రామిరెడ్డి తాత మందిరంలో 32వ ఆరాధన మహోత ్సవములు ఘనంగా జరిగాయి. వైఎసా ్సర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రతే ్యక పూజలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కల్లూరు అర్బన్ 32, 33వ వార్డు స్థానిక కార్పొరేటర్లు సానా శ్రీనివాసులు, మైతాపు నరసింహులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రైతు సంఘం రంగప్ప, భాస్కర్, బిదురు కోట శివుడు మరియు భక్తులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై తెదేపా జెండాను ఎగురవేయడం తథ్యం..!

## - తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు



**ఆలూరు,జనవరి 15,ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై తెదేపా జెండాను ఎగురవేయడం తథ్యమని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, రాష్ట్ర మహిళా నాయకురాలు,ఆలూరు అభివృద్ధి సాధకురాలు వైకుంఠం జ్యోతి దంపతులు అన్నారు. బుధవారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జోడి సారథ్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెదేపా సభ్యత్వ నమోదు విప్లవాత్మక ఉద్యమమై కొనసాగి నేడు దిగ్విజయంగా కోటి సభ్యత్వాలను నమోదు చేసుకుని కోటి హృదయాల పటిష్ట కుటుంబంగా ఏర్పడింద న్నారు. మన ఆలూరు నియోజకవర్గంలో కూడా తెదేపా సభ్యత్వ నమోదులో భాగంగా రాష్ట్ర మహిళా నాయకురాలు,ఆలూరు అభివృద్ధి సాధకురాలు వైకుంఠం జ్యోతి,ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్‌ల సంయుక్త సారథ్యంలో అత్యల్ప సమయంలో అత్యధికంగా 30వేలకుపైగా సభ్యత్వాలు దిగ్విజయంగా నమోదు కాబడి ఆలూరు నియోజకవర్గ వ్యాప్తంగా పసుపు తోరణాలై ప్రజ్వవిల్లుతున్నాయన్నారు. ఆలూరు నియోజకవర్గం వ్యాప్తంగా కేవలం ఒక్క పిలుపుతో తమ ఆదేశాన్ని గౌరవించి నియోజకవర్గంలోని 6మండలాల్లో గ్రామ గ్రామాన తెదేపా సభ్యత్వ నమోదుకై పగలు,రాత్రి అనక పాటుపడిన వివిధ హోదాలలోని ప్రతి తెదేపా నాయకుడు,కార్యకర్తలు,క్లస్టర్ బూత్ మరియు యూనిట్ ఇంచార్జ్‌లకు,తెదేపా వివిధ అనుబంధ సంఘాల సారథులకు, పసుపు కుటుంబ సభ్యులందరికి పేరుపేరున ప్రత్యేక అభినందనలు వారు తెలిపారు.